1
నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
కరీంనగర్
శనివారం | ఫిబ్రవరి 10, 2024 | www.navatelangana.com

వివేకానంద రెసిడెన్షియల్ పాఠశాలలో ఘనంగా పరివర్తన్



నవతెలంగాణ-కరీంనగర్

స్థానిక జగిత్యాల రోడ్డులో గల వివేకానంద రెసిడెన్షియల్ పాఠశాల (సీబీఎస్ఈ)లో శుక్రవారం వార్షికోత్సవ వేడుక 'పరివర్తన్' పేరుతో వైభవంగా నిర్వహించారు. కరీంనగర్ కలెక్టర్ పమేలా సత్పతి, సీనియర్ ఫిజీషియన్ డాక్టర్ డి.రఘురామన్, ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జి జనగాం, వీఆర్ఎస్ పూర్వ విద్యార్థిని సుచరితరెడ్డి, పాఠశాల సెక్రటరీ రమాదేవి పొల్సాని, చైర్మెన్ డాక్టర్ సుధాకర్ రావు, డాక్టర్ టి.లలితా కుమారి (అకాడమిక్స్ డైరెక్టర్), రేణుక బలివాడ ప్రిన్సిపాల్ (ఇన్‌చార్జి) జ్యోతి ప్రజ్వలన చేసి వేడుకలను ప్రారంభించారు. నృత్య, నాటిక, ప్రకటనల ప్రదర్శనలకు పాఠశాల యాజమాన్యం, తల్లిదండ్రులు హర్షం వ్యక్తం చేశారు. కార్యక్రమంలో హెచ్‌ఎంలు, ఉపాధ్యాయులు, విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

రాష్ట్ర స్థాయి సాఫ్ట్‌బాల్ పోటీలకు అల్ఫోర్స్ విద్యార్థులు..



నవతెలంగాణ-కరీంనగర్ : కొత్తపల్లిలోని అల్ఫోర్స్ బాలుర జూనియర్ కళాశాలలో విద్యార్థుల అభినందన సభ ఏర్పాటుచేశారు. ఈ నెల 10న హనుమకొండ జిల్లాలో తెలంగాణ రాష్ట్ర సాఫ్ట్‌బాల్ అసోసియేషన్ ఆధ్వర్యంలో నిర్వహించే రాష్ట్ర స్థాయి సాఫ్ట్‌బాల్ పోటీలకు ఎంపికైన కళాశాలకు చెందిన నిఖిల్ సింగ్ సౌహాన్, జి.మణిచందు, సీహెచ్.శ్రీధర్‌రెడ్డి, పి.మణికంఠ, ఎస్.ముఖేష్‌ను అల్ఫోర్స్ విద్యాసంస్థల అధినేత డాక్టర్ వి.నరేందర్‌రెడ్డి పుష్పగుచ్ఛాలతో పాటు అర్హత పత్రాలను అందజేసి అభినందించారు. కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్, అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

కంటిన్యూగా అరెస్టుల పర్వం...

తాజాగా మరో ఇద్దరు కార్పొరేటర్ల భర్తలు, మరో వ్యక్తి కటకటాల్లోకి..

- మూడు వారాల్లో ఐదు కేసుల్లో 10 మంది రిమాండ్
- రిమాండ్ అయినవారిలో పేరుమోసిన ప్రజాప్రతినిధులు, రాజకీయపలుకుబడి ఉన్నవారే...
- కేసుల వాపస్ కోసం ఫిర్యాదుదారులతో సెటిల్‌మెంట్‌కు యత్నాలు
- పోలీసు ఉక్కుపాదంతో ఎప్పుడు ఏ నేత అరెస్టవుతారోన్న ఉత్కంఠ...



ఒక్కరు కాదు.. ఇద్దరు కాదు.. మూడు వారాల్లో పది మంది పేరుమోసిన ప్రజాప్రతినిధులు, రాజకీయపలుకుబడి ఉన్న వారు పోలీసుల ఉక్కుపాదంతో ఊచలు లెక్కబెడుతున్నారు. పోలీసుల కొరడా నడుమ సరిగ్గా 22రోజులక్రితం కార్పొరేటర్ తోటరాములతో మొదలైన అరెస్టుల పర్వం కంటిన్యూ అవుతోంది. శుక్రవారం సైతం 17, 18 డివిజన్ల కార్పొరేటర్ల భర్తలు కోల ప్రశాంత్, సుధగోని కృష్ణగౌడ్ సహా ఏలేటి భరత్‌రెడ్డి 14రోజుల రిమాండ్ అయ్యారు. ఏకంగా నకిలీ ధ్రువపత్రాలు చూపించి రూ.కోటీ37లక్షలు వసూలు చేసిన నేరం కింద ఈ ముగ్గురు కటకటాలపాలవడం గమనార్హం. ఏదేమైనా భూఆక్రమణదారులపై నమోదైన కేసుల్లో జెట్‌స్పీడ్‌గా పోలీసులు విచారణ చేస్తూ నెల గడవక ముందే పది మంది కారాగారానికి పంపించారు.

నవతెలంగాణ - కరీంనగర్ ప్రాంతీయ ప్రతినిధి

ఎలాంటి రాజకీయ అండ లేని నిస్సాహయకులే లక్ష్యంగా నకిలీ డాక్యుమెంట్లు సృష్టించి రూ.కోట్లు కొట్టేయడం, వినకపోతే సొంత సైన్యంతో నిర్మాణంలో ఉన్న ఇండ్లను కూల్చడం వంటి నేరాలకు పాల్పడుతూ అరాచకత్వాన్ని ప్రదర్శించిన వైట్‌కాలర్ నేతలకు కరీంనగర్ పోలీసు బాస్ చుక్కలు చూపిస్తున్నారు. బాధితులు ఇచ్చే ఫిర్యాదులను స్వయంగా ఆయనే పరిశీలిస్తూ పక్కాఆధారాలతో కారాగారానికి పంపిస్తున్నారు. కమిషనరేట్‌లో ఏర్పాటు చేసిన ఎకనామిక్ అఫెన్సెస్ వింగ్ ద్వారా కేసుపూర్వాపరాలు పరిశీలించి నేర నిర్ధారణ చేసుకుని మరీ వెంటవెంటనే నిందితులను జిల్లా మేజిస్ట్రేట్ ఎదుట హాజరు పరుస్తూ శిక్షలు వేయిస్తున్నారు.

సరిగ్గా 22రోజుల క్రితం 12 డివిజన్ కార్పొరేటర్ తోట రాములు, రాజకీయపలుకుబడి ఉన్న చీటిరామారావును రిమాండ్‌కు పంపించి 'పోలీసు కొరడా' రుచిచూపించారు. భూఆక్రమణదారుల భరతం పడుతున్న సీపీ తన పరిధిలోని అధికారాలతో ప్రభుత్వ సహకారంతో బాధితులకు న్యాయం చేకూర్చే బృహత్తరకార్యాన్ని చేసి చూపుతున్నారు. కబ్జాదారుల అరెస్టుల పర్వాన్ని కొనసాగిస్తున్నారు. ఈ నేపథ్యంలో ఎప్పుడు ఏ నేత అరెస్టు అవుతారో అన్న ఉత్కంఠ సాగుతుండగానే మరో ముగ్గురు అరెస్టు రావడం గమనార్హం.

నకిలీ పత్రాలతో రూ.కోటీ37లక్షలు దోచి...

ప్రస్తుతం అరెస్టయిన 17వ డివిజన్ కార్పొరేటర్ భర్త సుధగోని కృష్ణగౌడ్ కేసులో ఫిర్యాదుదారుడు ఇచ్చిన వాగ్మూలం ప్రకారం... సిరిసిల్ల జిల్లా వేములవాడ లోని శివసాయినగర్ కు చెందిన గునుకుల రాజిరెడ్డి 2014 సంవత్సరంలో కమాన్‌పూర్ కు చెందిన పంజాల శ్రీనివాస్ ద్వారా 17 డివిజన్ కార్పొరేటర్ భర్త సుదగోని కష్ణ గౌడ్ తో పరిచయం ఏర్పడింది. ఒక సందర్భంలో సుధగోని కష్ణ గౌడ్, గునుగుల రాజిరెడ్డితో రేకుర్తి శివారులోని 100 ఫీట్ల రోడ్డుకుని అనుకుని ఉన్న సర్వేనెంబర్ 119 లో 25 గుంటల భూమి ఉందని, భవిష్యత్తులో వ్యాపారపరంగా ఉపయోగపడే అవకాశం ఉందని ఒక సందర్భంలో కృష్ణగౌడ్ రాజిరెడ్డితో చెప్పాడు. ప్రస్తుతం అది అమ్మకానికి ఉందని తెలిపి కృష్ణగౌడ్, జక్కుల మల్లేషం ఇరువురూ కలిసి ఉమ్మడిగా గుంట స్థలానికి రూ.6లక్షల చొప్పున రాజిరెడ్డికి విక్రయించేందుకు ఒప్పందం చేసుకున్నారు. బయానాగా రూ.31లక్షలు తీసుకున్నారు. సదరు భూమి హద్దు నిర్మాణాలు చేపట్టేందుకు వెళ్లగా, ఇతరులు ఆ భూమి తమదని రాజిరెడ్డితో గొడవకు దిగారు. ఇదే విషయాన్ని కృష్ణగౌడ్‌కు తెలపగా.. ఆ భూమికి బదులుగా తనకు తెలిసిన వేరొక భూమి సర్వేనెంబర్ 79/బీలో 20 గుంటల భూమి అమ్మకానికి కలదని, అది గుంటకు రూ.9 లక్షల చొప్పున ఇప్పిస్తానని తెలిపాడు. అందుకు ఒప్పుకున్న రాజిరెడ్డి ఈ విషయమై 2016జూలై 1న సేల్ అగ్రిమెంట్ డీడ్ కూడా చేసుకున్నాడు. వివిధ వాయిదాల్లో రాజిరెడ్డి రూ.76 లక్షలు కష్ణ గౌడ్ కి చెల్లించాడు. అయితే ఆ భూమికి సంబంధించిన లింకు డ్యాక్యూమెంట్లు తప్పుడు వివరాలతో ఉండటం, అసలు అమ్మకందారు పేరు వేరే వ్యక్తులు ఉండటంతో ఆ సమస్య పరిష్కరించాలని ఎన్ని సార్లు అడిగినా కృష్ణగౌడ్ కాలయాపన చేస్తూ వచ్చాడు. చివరికి ఓ రోజు తన ఆఫీసుకు రాజిరెడ్డిని పిలిపించుకున్న కృష్ణగౌడ్ మరో వ్యక్తి కోల ప్రశాంత్‌ను పరిచయం చేస్తూ ఆ భూమికి సంబంధించిన సమస్యను పరిష్కరిస్తాడని నమ్మబలికాడు. ఆ సమస్య పరిష్కారానికి రూ.50లక్షలు ఇవ్వాలని కోల ప్రశాంత్ కోరగా అందుకు ఒప్పుకున్న రాజిరెడ్డి 2021 జులై 6న అడ్వాన్స్‌గా రూ.20లక్షలు ఇచ్చాడు. మిగిలిన మొత్తం రూ.30లక్షలు సమస్య పరిష్కరించిన తరువాత ఇచ్చేవిధంగా ఒప్పందం కుదుర్చుకున్నాడు. అయినప్పటికీ సమస్య పరిష్కరించకపోగా జాప్యం చేస్తూ వస్తుండటంతో తాను ఇచ్చిన డబ్బులు తిరిగి ఇవ్వాలని కృష్ణగౌడ్, ప్రశాంత్‌ను ఒత్తిడి చేయడంతో మళ్లీ డబ్బులు అడిగితే భూసమస్యను మరింత జఠిలం చేయడమేకాకుండా చంపుతామని బెదిరించారు. దీంతో బాధితుడు రాజిరెడ్డి కొత్తపల్లి పోలీస్ స్టేషన్ లో తనకు జరిగిన అన్యాయంపై ఫిర్యాదు చేశాడు. విచారణ చేపట్టిన పోలీసులు ఈ కేసులో సుధగోని కష్ణ గౌడ్ గునుకుల రాజిరెడ్డికి నకిలీ ధ్రువపత్రాలు నిజమైనవిగా చూపించి రూ.కోటీ 30లక్షలు వసూలు చేసి మోసగించడమే గాక బెదిరింపులకు గురిచేశాడని నిర్ధారించారు. పై అక్రమ చర్యలకు పాల్పడినందుకు గాను సుధగోని కృష్ణగౌడ్, మల్యాల మండలం రామన్నపేటకు చెందిన చేలేటి భరత్‌రెడ్డి, 17వ డివిజన్ కార్పొరేటర్ భర్త కోల ప్రశాంత్‌లపై 420, 465, 467, 468,471,386,506,120-బీ, ఆర్/డబ్ల్యూ 34 ఐపీసీ ప్రకారం పలు సెక్షన్ల కింద కేసులు నమోదు చేశారు. వారికి ఫస్ట్ క్లాస్ జ్యుడిషియల్ కోర్టు మేజిస్ట్రేట్ 14 రోజుల రిమాండ్ విధించడంతో ఆ ముగ్గురిని పోలీసులు జైలుకు తరలించారు.


భారత రత్న.. మన పీవీ

దేశ అత్యున్నత పురస్కారం భారత రత్న.. మన తెలంగాణవాసి అందులోనూ ఉమ్మడి కరీంనగర్ జిల్లాకు చెందిన మాజీ ప్రధాని పీవీ నర్సింహారావుకు దక్కింది. రాజకీయ బలం, బలగం లేకుండానే దేశ రాజకీయాల్లో అంచెలంచెలుగా ఎదిగి రాజనీతిజ్ఞుడిగా కీర్తిగడించిన ఆయనను ఇన్నాళ్లకు కీర్తిస్తూ భారత రత్న ఇవ్వడం శుభసూచికం. ఎప్పుడూ నిశ్శబ్ధంగా కనిపించే ఆయన 17భాషల్లో అనర్గళంగా మాట్లాడే బహుభాషాకోవిదునిగా, సాహిత్యాభిలాషునిగా పేరున్న ఆయన తన హయాంలో సాహసోపేత నిర్ణయాలు, తెగింపుతత్వం ఆయన జీవితం అంతా ఎత్తుపల్లాలుగా సాగినా తన చాణిక్యతతో ఐదేండ్లపాటు పూర్తిస్థాయి ప్రధానిగా పని చేసిన గొప్పనేతగా పేరొందారు. మంథని నుంచి ఎమ్మెల్యేగా ప్రారంభమైన ఆయన ప్రస్థానంలో 20 ఏండ్లపాటు అక్కడి నుంచే వరుసగా శాసనసభ్యునిగా గెలుస్తూ ఉమ్మడి రాష్ట్రానికి ముఖ్యమంత్రిగానూ, దేశ ప్రధానిగా సేవలందించిన పీవీ జీవిత ప్రస్థానాన్ని సూక్ష్మంగా పరిశీలిద్దాం...

నవతెలంగాణ - కరీంనగర్ ప్రాంతీయ ప్రతినిధి

ఉమ్మడి కరీంనగర్ జిల్లా బిడ్డకు అత్యున్నత పురస్కారం

- రాజకీయబలం, బలగం లేకపోయినా...
- అపర చాణక్యతతో ప్రధాని పీఠాన్ని అధిరోహించిన నేత
- సాహసోపేత నిర్ణయాలు.. తెగింపుతత్వం
- దేశ రాజకీయాల్లో తనదైన ముద్ర
- మంథని నుంచి 20ఏండ్లు ఎమ్మెల్యేగా...
- ఉమ్మడి రాష్ట్రానికి ముఖ్యమంత్రిగానూ సేవలందించిన రాజనీతిజ్ఞుడు



పాములపర్తి వెంకట నర్సింహారావు.. (పీవీ నర్సింహారావు) వరంగల్ జిల్లా లక్నేపల్లికి చెందిన రుక్మాబాయమ్మ, సీతారామారావు దంపతులకు 1921 జూన్ 28న జన్మించాచరు. కరీంనగర్ జిల్లా భీమదేవరపల్లి మండలం వంగర గ్రామానికి చెందిన పాములపర్తి రంగారావుకు సంతానం లేకపోవడంతో పీవీని దత్తత తీసుకున్నారు. వంగరలోనే ప్రాథమిక విద్య పూర్తి చేసిన ఆయన హనుమకొండలో మెట్రిక్యూలేషన్ వరకూ చదివారు. హయ్యర్ సెకండరీలో హైదరాబాద్ సంస్థానంలో పూర్తి చేశారు. నాగపూర్‌లో ఇంటర్మీడియెట్ పూర్తి చేసి పుణేలోని ఫెర్గూసన్ కాలేజీలో డిగ్రీ పట్టా పొందారు. అక్కడే ఎల్‌ఎల్‌బీ సైతం పూర్తి చేశారు. పీవీకి చిన్నతనంలోనే సత్యమ్మతో వివాహంకాగా వారికి ముగ్గురు కొడుకులు, ఐదుగురు కూతుళ్లు ఉన్నారు. చిన్నప్పటి నుంచే చదువు, ఆటపాటల్లో చురుగ్గా ఉండే ఆయనకు బాల్యంలో విన్న పురాణ కాలక్షేపాలు, పౌరాణిక నాటకాలు ఆయనలో సాహిత్యబీజాలు వేశాయి. ఆయన ప్రధానిగా ఎదిగేనాటికి 17 భాషల్లో ప్రావీణ్యాన్ని సంపాదించారు.

ఉమ్మడి జిల్లా నుంచే రాజకీయ ప్రస్థానం...

వందేమాతరం ఉద్యమం పట్ల ఆకర్షితులైన పీవీ తెలంగాణలోని నిజాం సర్కారు ఆ గీతాన్ని నిషేధించిచగా ఆ సర్కారుకు వ్యతిరేకంగా గళం విప్పారు. 300 మంది తోటి విద్యార్థులతో కలిసి ఉస్మానియా వర్సిటీలో వందేమాతరం గీతం ఆలపించి కళాశాల నుంచి బహిష్కరణకుగురయ్యారు. తరువాత నాగపూర్‌లో చదువు కొనసాగిస్తుండగానే 1939 త్రిపురలో జరిగిన జాతీయ కాంగ్రెస్ మహాసభలకు హాజరై రాజకీయాలకు ఆకర్షితులయ్యారు. అప్పటికాంగ్రెస్ దిగ్గజం బూర్గుల రామకృష్ణారావు వద్ద జూనియర్ లాయర్‌గా చేరిన పీవీ అదే సమయంలో నిజాం వ్యతిరేక పోరాటంలోనూ పాల్గొన్నారు. 1957 లో మంథని నియోజక వర్గం నుండి శాసనసభకు ఎన్నికై అప్పటి ఉమ్మడి రాష్ట్ర రాజకీయాల్లోకి అడుగుపెట్టారు. అక్కడి నుంచే వరుసగా నాలుగుసార్లు గెలిచి 1962 నుంచి 1971 మధ్య పలు శాఖలకు మంత్రిగానూ పని చేశారు. 1971-73 మధ్యకాలంలో ఉమ్మడి రాష్ట్రానికి ముఖ్యమంత్రిగానూ పని చేశారు. 1975-76 లో జనరల్ సెక్రటరీగా ఆల్ ఇండియా కాంగ్రెస్ కమిటీకి సేవలు అందించారు. 1977-84 వరకు లోక్ సభ సభ్యుడిగా హన్మకొండ నుంచి రెండుసార్లు ఎన్నికయ్యారు. మూడోసారి ఎనిమిదో లోక్‌సభకు మహారాష్ట్ర లోని రాంటెక్ నుండి, నంద్యాల లోక్‌సభ నియోజకవర్గానికి 1991లో జరిగిన ఉప ఎన్నికలో ఎన్నికై పదో లోక్‌సభలోనూ అడుగుపెట్టారు. 1980- 1989 మధ్య కేంద్ర మంత్రిగా సేవలు అందించారు.

ఉమ్మడి జిల్లాపై పీవీ చెరగని ముద్ర

ఉమ్మడి కరీంనగర్ జిల్లాపై పీవీ నర్సింహరావు చెరగని ముద్ర వేశారు. మంథని నుంచి 20 ఏండ్లు ఎమ్మెల్యేగా పని చేశారు. అదే సమయంలో ఉమ్మడి రాష్ట్రానికి ముఖ్యమంత్రిగానూ పని చేశారు. ముఖ్యంగా జిల్లా వ్యాప్తంగా లక్షలాది మందిని ఉన్నత విద్యావంతులుగా తీర్చిదిద్దిన కరీంనగర్ జిల్లా కేంద్రంలోని ఎస్‌ఆర్‌ఎస్ కాలేజీ ప్రారంభంలో గవర్నింగ్ కౌన్సిల్ సభ్యునిగా కళాశాల అభివృద్ధికి కృషి చేశారు. మహారాష్ట్ర - తెలంగాణను కలిపే పెద్దపల్లి - నిజామాబాద్ మధ్య రైల్వే మార్గం ఆయన చొరవతోనే సాకారమైంది.

సాహితీ సౌధం.. మన పీవీ...

రాజకీయాల్లో తీరికలేకుండా ఉన్నా, పీవీ తన సాహిత్యాభిలాషను వదల్లేదు. ఆయన చేసిన సాహిత్య కషికి గుర్తింపుగా సాహిత్య అకాడమీ పురస్కారాన్ని కూడా అందుకున్నాడు. తెలుగు, హిందీ, ఇంగ్లీష్ భాషలేగాక దక్షిణాది భాషలు కలిపి మొత్తం 17 భాషల్లోనూ ప్రావీణ్యాన్ని సంపాదించారు. విశ్వనాథ సత్యనారాయణ వేయిపడగలు పుస్తకాన్ని హిందీ అనువాదం చేశారు. ఈ పుస్తకానికై పీవీకి కేంద్ర సాహిత్య అకాడమీ కూడా వచ్చింది. పన్ లక్షత్ కోన్ ఘతో అనే మరాఠీ పుస్తకానికి తెలుగులో అబల జీవితం పేరుతో అనువాదించారు. ప్రధానిగా దిగిపోయేంతవరకూ తన జీవితఘట్టాలనుతెలుపుతూ లోపలిమనిషి పేరుతో పుస్తకాన్నీ తీసుకొచ్చారు. ప్రముఖ రచయిత్రి 'జయ ప్రభ' కవిత్వాన్ని ఆంగ్లంలోకి అనువదించారు. ఇవేగాక ఎన్నో వ్యాసాలు కలంపేరుతో రాశారు.

పార్లమెంట్ సభ్యునిగా కాకుండానే ప్రధానిగా...

ఊహించని విధంగా పీవీ నరసింహారావును ప్రధాని పదవి వరించింది. 1991 సార్వత్రిక ఎన్నికలలో పోటీ చేయకుండా పార్లమెంట్ లో సభ్యుడు కాకుండానే ప్రధాని అయ్యారు. రాజీవ్ గాంధీ హత్య కారణంగా కాంగ్రెసు పార్టీని నడిపించే నాయకుడిగా అందరికీ ఆమోదయోగ్యుడిగా కనిపించడంతో ప్రధానిగా ఎన్నుకున్నారు. ఐదేండ్ల పరిపాలనా కాలాన్ని పూర్తి చేసుకున్న ప్రధానమంత్రుల్లో అప్పట్లో నిలిచారు. అందులోనూ తొలి దక్షిణభారతీయుడిగా, అందులోనూ తెలంగాణకు చెందిన ఈ ప్రాంతవాసిగా ప్రధాని పీఠాన్ని అధిరోహించారు. విదేశీ నిల్వల సంక్షోభాన్ని ఎదుర్కొంటున్న పరిస్థితుల్లో భారత ఆర్థిక వ్యవస్థలో విప్లవాత్మకమార్పులు తెచ్చిన అపరచాణుక్యునిగా కీర్తిగడించారు. దేశంలో టెక్నాలజీ, ఐటీ, ఇతర పరిశ్రమలస్థాపనకు పెద్దపీట వేసిన తొలి ప్రధానిగానూ పేరొందారు.

ఆశా వర్కర్ల సమస్యలు పరిష్కరించాలి

డీఎంహెచ్‌ఓ కార్యాలయం ఎదుట ధర్నా



నవతెలంగాణ - కరీంనగర్

ఆశా వర్కర్లకు రెండు నెలల నుంచి జీతాలు రాకపోవటం, మహాలక్ష్మి పథకంలో భాగంగా రూ.500 వంట గ్యాస్ కనెక్షన్‌లో ఆశా వర్కర్స్ అర్హులను గుర్తించాలనే కార్యక్రమాన్ని ఉపసంహరించుకోవాలని శుక్రవారం కరీంనగర్ జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి కార్యాలయం ఎదుట సీఐటీయూ ఆధ్వర్యంలో ధర్నా చేశారు. జిల్లా ఇన్‌చార్జి ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ సుజాతకు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా సీఐటీయూ జిల్లా అధ్యక్షుడు గీట్ల ముకుందరెడ్డి మాట్లాడుతూ.. కరీంనగర్ జిల్లా వ్యాప్తంగా ఆశా కార్యకర్తలు అనేక ఇబ్బందులకు గురవుతూ కనీస వేతనం నోచుకోకుండా వారి పనులే కాకుండా అనేక ప్రభుత్వం పనులను చేస్తున్నారని తెలిపారు. మహాలక్ష్మి పథకంలో భాగంగా గ్యాస్ కనెక్షన్ అర్హులను గుర్తించే కార్యక్రమాన్ని ఆశ, అంగన్వాడీ కార్యకర్తలకు అప్పగించిందన్నారు. గ్రామస్థాయిలో ప్రతి ప్రభుత్వ పని ఆశా కార్యకర్తలను భాగస్వాములు చేస్తున్నారు కానీ కనీస వేతనం నిర్ణయించడంలో నిర్లక్ష్యం వహించడమే కాకుండా రెండు నెలల నుంచి జీతాలు ఇవ్వకపోవడం చాలా దుర్మార్గమన్నారు. నూతన కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల ముందు ఇచ్చిన హామీని నెరవేర్చి ప్రతినెల 5వ తేదీలోపు జీతాలు ఇవ్వాలని డిమాండ్ చేశారు. పారితోషికం పనుల ద్వారా 18సంవత్సరాల నుంచి పని చేస్తున్నారని అన్నారు. అలాగే జిల్లా వైద్య శాఖ కార్యాలయం నుంచి ఏఎన్‌సీ టార్గెట్ ప్రతినెలా పెట్టి అనేక ఇబ్బందులకు గురి చేస్తున్నారని తెలిపారు. ప్రతిరోజు ఇంటింటికి వెళ్లి ఏఎన్‌సీ నమోదు కోసం తీవ్ర ప్రయత్నాలు చేస్తున్నాము, గర్భిణుల గుర్తింపు నమోదు కోసం పదే పదే ప్రజలను అడగడం వల్ల ప్రజల నుంచి చివాట్లు ఎదురవుతున్నాయని, ఆ టార్గెట్‌ను వెంటనే రద్దు చేయాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో సీఐటీయూ జిల్లా కార్యదర్శి ఎడ్ల రమేష్, జిల్లా ఉపాధ్యక్షుడు సత్యం, సహాయ కార్యదర్శి పున్నం రవి, ఆశా యూనియన్ జిల్లా అధ్యక్షులు రంగవేణి శారద, జిల్లా ప్రధాన కార్యదర్శి మారెళ్ల శ్రీలత, జిల్లా ఉపాధ్యక్షులు పద్మ శోభ, శంకరమ్మ సరిత, జిల్లా సహాయ కార్యదర్శి శ్యామల, సదా లక్ష్మి, 200 మంది ఆశ వర్కర్స్ పాల్గొన్నారు.

క్రియేటివిటీ ఉంటేనే లైఫ్


ట్రస్మా రాష్ట్ర గౌరవ అధ్యక్షుడు యాదగిరి శేఖర్‌రావు



నవతెలంగాణ - రామడుగు : నేటి ఆధునిక ప్రపంచంలో క్రియేటివిటీ ఉంటేనే లైఫ్ అని ట్రస్మా రాష్ట్ర గౌరవాధ్యక్షుడు యాదగిరి శేఖర్‌రావు అన్నారు. ఉమ్మడి కరీంనగర్ జిల్లాస్థాయి అబాకస్, వేదిక్ మ్యాథ్స్ ఇంటర్ స్కూల్ కాంపిటేషన్‌లో మండలంలోని వెలిచాల సరస్వతి ఇంగ్లీష్ మీడియం హైస్కూల్ విద్యార్థులు పాల్గొని సత్తాచాటారు. ఈ సందర్భంగా స్కూల్లో నిర్వహించిన అభినందన సభలో ఆయన పాల్గొని మాట్లాడారు. స్కూల్ హెచ్‌ఎం ఉప్పుల శ్రీనివాస్, కో కరస్పాండెంట్ ఉప్పుల సత్యం, ట్రస్మా రామడుగు మండల అధ్యక్షుడు పంజాల జగన్మోహన్‌గౌడ్, అడ్వకేట్ చామనపల్లి రమేశ్, టీచర్స్, విద్యార్థులు పాల్గొన్నారు.

మహిళ ఆత్మహత్యాయత్నం

నవతెలంగాణ - శంకరపట్నం



ఇల్లు కట్టుకోవడానికి కార్యదర్శి పర్మిషన్ ఇవ్వడంలేదని మహిళ గ్రామపంచాయతీ ఎదుట పెట్రోల్‌తో ఆత్మహత్యాయత్నం చేసింది. పూర్తి వివరాల్లోకి వెళితే శంకరపట్నం మండలం మొలంగూర్ గ్రామానికి చెందిన పూస శివకుమారికి రెండున్నర గుంటల స్థలంలో ఇప్పటికే పునాది తీసి పిల్లర్స్ వేసుకొని ఉంది. ఇల్లుకు పర్మిషన్ కావాలని శుక్రవారం మొలంగూర్ గ్రామ పంచాయతీ వద్దకు వెళ్లి కార్యదర్శి మమతను అడగగా నిరాకరించిందని వెంట తెచ్చుకున్న పెట్రోల్ మీద పోసుకొని ఆత్మహత్యాయత్నం చేసుకుంది. అక్కడ ఉన్న వారు అడ్డుకోగా అక్కడికినుంచి వెళ్లిపోయింది. ఈ విషయంపై కార్యదర్శి మాట్లాడుతు.. రేపు రావాలని, స్పెషల్ ఆఫీసర్ వచ్చిన తరువాత ఫైల్ చూసి పర్మిషన్ ఇస్తామని చెప్పగా అలా చేసిందని తెలిపింది.

పీవీకి భారతరత్న ప్రకటనపై హర్షం

నవతెలంగాణ - హుజురాబాద్

మాజీ ప్రధాని పీవీ.నరసింహారావుకు భారతరత్న ప్రకటించడం పట్ల హర్షం వ్యక్తం చేస్తూ ప్రధానికి పివి సేవ ట్రస్ట్ అధ్యక్షుడు బెల్లి రాజయ్య కృతజ్ఞతలు తెలిపారు. శుక్రవారం ఆయన మాట్లాడుతూ.. దేశం సంక్షోభంలో చిక్కుకొని పతనావస్థను ఎదుర్కొంటున్న సమయంలో దక్షిణ భారతదేశం నుండి మొదటి ప్రధానిగా బాధ్యతను చేపట్టిన పీవీ.నరసింహారావు ప్రజలందరిలో ఏకాభిప్రాయాన్ని సాధించి ఆర్థిక సంస్కరణలను సాధించిన వ్యక్తి అని అన్నారు. ఆయన సంస్కరణలే ఇప్పటివరకు కొనసాగుతూనే ఉన్నాయని తెలిపారు.

'మహాలక్ష్మి' దరఖాస్తుదారుల వివరాలు పరిశీలన



నవతెలంగాణ - చొప్పదండి : చొప్పదండి పట్టణంలో శుక్రవారం మున్సిపల్ కమిషనర్ శాంతి కుమార్ ఆధ్వర్యంలో మహాలక్ష్మి పథకం దరఖాస్తుల దారుల వివరాలను ప్రత్యేక అధికారి నరేందర్ పరిశీలించారు. గ్యాస్ వినియోగదారుల రేషన్ కార్డ్, ఆధార్ కార్డు నెంబర్లలను పరిశీలించారు. కార్యక్రమంలో మేనేజర్ ప్రశాంత్ కుమార్, వార్డు ఆఫీసర్లు, ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.

స్నేహిత కార్యక్రమం


నవతెలంగాణ - తిమ్మాపూర్ : మండలంలో ఎల్‌ఎండి కాలనీలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయుడు రాజభాను చంద్రప్రకాష్ అధ్యక్షతన స్నేహిత అవగహన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో చైల్డ్ హెల్ప్ లైన్ 1098 జిల్లా కో ఆర్డినేటర్ సంపత్ పాల్గొని స్నేహిత కార్యక్రమం ప్రాముఖ్యత, సురక్షిత ఇంటర్నెట్ వినియోగం, అవగహన కల్పించారు. కార్యక్రమంలో ఎంఈఓ శ్రీనివాస్‌రెడ్డి, ఏసీడీపీఓ అరవింద, ఏఎస్ఐ విజయమణి, ఏఈఓ, టీచర్స్, అంగన్వాడీ టీచర్స్ పాల్గొన్నారు.

బతుకమ్మ చీరల ఆర్డర్లు ఇవ్వాలని మంత్రికి వినతి



నవతెలంగాణ - గంగాధర : గంగాధర మండలం గర్శకుర్తి గ్రామంలోని పవర్‌లూమ్స్‌కు బతుకమ్మ చీరల తరహాలో గుడ్డ ఉత్పత్తికి ఆర్డర్లు ఇవ్వాలని రాష్ట్ర చేనేత, జౌళిశాఖ మంత్రి తుమ్మల నాగేశ్వర్‌రావుకు ఆ గ్రామ పాలిస్టర్ వస్త్రోత్పత్తిదారుల యజమాన్య సంఘం నేతలు వినతిపత్రం అందించారు. హైదరాబాద్‌లోని తన కార్యాలయంలో మంత్రిని కలిసిన వ్యాపారులు గతంలో కల్పించిన బతుకమ్మ చీరల తరహాలో ప్రస్తుతం ఆర్డర్లు లేక పవర్‌లూమ్స్‌పై పనులు నిలిచాయన్నారు. సిరిసిల్ల వస్త్ర పరిశ్రమ తర్వాత గర్శకుర్తి గ్రామంలోనే చేనేత, పవర్ లూమ్స్ వేళ్లానుకుని ఉన్నాయని, లూమ్స్‌పై ఆధారపడి వేలాది మంది జీవనోపాధి పొందుతున్నారని అన్నారు. గత ప్రభుత్వం కల్పించినట్టు బతుకమ్మ చీరల తరహాలో పవర్‌లూమ్స్‌పై గుడ్డ ఉత్పత్తికి ఆర్డర్లు కల్పించి పవర్ లూమ్స్ యజమానులు, నేత కార్మికులను ప్రభుత్వం ఆదుకోవాలని మంత్రిని కోరారు. గత ప్రభుత్వ హయాంలో ఉత్పత్తి చేసి అందించిన చీరలకు సంబంధించిన పెండింగ్ పేమెంట్ కూడా మంజూరు చేయాలని కోరారు. పాలిస్టర్ వస్త్రోత్పత్తిదారుల యజమాన్య సంఘం అధ్యక్షుడు అలువాల విరోభ, ఆ సంఘం నాయకులు అన్నల్‌దాస్ శ్రీనివాస్, గుండా రాజేశం, చిప్ప చక్రపాణి, కొలిపాక రాజు, గుండా రాజు, అన్నల్‌దాస్ శివరామకృష్ణ మంత్రిని కలిసి వినతి పత్రం అందించారు.

శ్రీచైతన్య డిగ్రీ కళాశాలలో కాన్సర్ అవగాహనా శిబిరం



నవతెలంగాణ - కరీంనగర్ : కరీంనగర్ మంకమ్మతోటలోని శ్రీచైతన్య డిగ్రీ, పీజీ కళాశాలలో మహిళా అధ్యాపకులకు, విద్యార్థినులకు శుక్రవారం కాన్సర్ వ్యాధిపై అవగాహన శిబిరం నిర్వహించినట్టు కళాశాల చైర్మెన్ ముద్దసాని రమేష్‌రెడ్డి తెలిపారు. చల్మెడ ఆనందరావు హాస్పిటల్‌కు చెందిన క్లినికల్ అండ్ రేడియేషన్ ఆంకాలజిస్ట్ డాక్టర్ ఎజిలారసి రవీంద్రన్, సర్జికల్ ఆంకాలజిస్ట్ డాక్టర్ డి.ప్రశాంత్.. కాన్సర్ వ్యాధి లక్షణాలు, ప్రాథమిక స్థాయిలో ఎలా నిర్ధారించగలమో, చికిత్స విధానాలు ఏంటో తెలియజేశారు. ఈ మధ్య కాలంలో ఎక్కువగా వినిపిస్తున్న సర్వైకల్ కాన్సర్, దానికి తీసుకోవాల్సిన వాక్సినేషన్ విధానం గురించి పూర్తి అవగాహన కల్పించారు. అనంతరం కళాశాల ప్రిన్సిపాల్స్ డాక్టర్ ఎల్.శ్రీనివాస్ మాట్లాడుతూ.. మారుతున్న జీవన విధానాలు, వాతావరణ కాలుష్యం కాన్సర్ వ్యాధికి ముఖ్య కారణంగా మారుతున్నందున ప్రతి ఒక్కరు పూర్తి అవగాహన కలిగి ఉండాలని, అపోహలకు తావివ్వరాదని సూచించారు. ఈ కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపాల్ ఎస్.కృష్ణారెడ్డి పాల్గొన్నారు.

గ్రామీణ భారత్ బంద్ జయప్రదం చేయండి

వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర కార్యదర్శి కొయ్యడ సృజన్ కుమార్

నవతెలంగాణ - కరీంనగర్ : కేంద్ర ప్రభుత్వ రైతు, వ్యవసాయ, కార్మిక వ్యతిరేక విధానాలను నిరసిస్తూ ఈ నెల 16న నిర్వహించే గ్రామీణ భారత్ బంద్ కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర కార్యదర్శి కొయ్యడ సృజన్ కుమార్ పిలుపునిచ్చారు. కేంద్రంలోని నరేంద్రమోదీ ప్రభుత్వం ఎన్నికల ముందు ప్రజలకు ఇచ్చిన వాగ్దానాలను పక్కన పెట్టి రైతు, వ్యవసాయ, కార్మిక వ్యతిరేక విధానాలను అవలంభిస్తూ పెట్టుబడిదారీ వర్గాలకు కొమ్ము కాస్తుందని విమర్శించారు. కార్మికుల సమ్మె, గ్రామీణ భారత్ బంద్ కార్యక్రమంలో అన్ని స్థాయిల్లో రైతులు, వ్యవసాయ కూలీలు, ఉపాధి కూలీలు, వివిధ రంగాల్లో పని చేస్తున్న కూలీలు వేలాదిగా పాల్గొని విజయవంతం చేయాలని కోరారు.

ముదిరాజ్ మహాసభ మండల అధ్యక్షుడిగా శేఖర్ ముదిరాజ్

నవతెలంగాణ - చొప్పదండి : ముదిరాజ్ మహాసభ చొప్పదండి మండల అధ్యక్షుడిగా పట్టణానికి చెందిన నూనె శేఖర్ ముదిరాజ్ నియమితులయ్యారు. తెలంగాణ రాష్ట్ర అధ్యక్షుడు, మాజీ ఎమ్మెల్సీ కాసాని జ్ఞానేశ్వర్ ముదిరాజ్ ఆదేశాల మేరకు శుక్రవారం కరీంనగర్ ఉమ్మడి జిల్లా అధ్యక్షుడు గంగాధర కనకయ్య ముదిరాజ్, జిల్లా ప్రధాన కార్యదర్శి పిట్టల వెంకటేష్ ముదిరాజ్ నియామక ఉత్తర్వులు అందజేశారు..

లేఅవుట్ లేని ప్లాట్లను కొనవద్దు

మున్సిపల్ కమిషనర్ బి.శ్రీనివాస్

నవతెలంగాణ - జమ్మికుంట : లేఅవుట్ లేని ప్లాట్లను కొనవద్దని జమ్మికుంట మున్సిపల్ కమిషనర్ బి.శ్రీనివాస్ అన్నారు. మున్సిపల్ పరిధిలో రియల్ ఎస్టేట్ వ్యాపారులు వారి స్వలాభం కోసం మున్సిపాలిటీ అనుమతులు, లే అవుట్‌లేని వెంచర్లు పెడుతూ భూములు, ప్లాట్లను అమ్ముతూ ప్రజలను మోసం చేస్తున్నారని తెలిపారు. అనుమతులు లేని ప్లాట్లను ఎవరు కూడా కొనవద్దని, ఒకవేళ కొన్నా కూడా ఇంటి నిర్మాణం కోసం మునిసిపాలిటీ నుండి అనుమతులు ఇవ్వబడవని తెలిపారు.

నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
జగిత్యాల
శనివారం | ఫిబ్రవరి 10, 2024 | www.navatelangana.com

సమాజ నిర్మాణంలో ఉపాధ్యాయులే కీలకం

జగిత్యాల జిల్లా కలెక్టర్ యాస్మిన్ భాషా



నవతెలంగాణ-జగిత్యాల :సమాజ నిర్మాణంలో ఉపాధ్యాయుల పాత్ర కీలక మైనదని జిల్లా కలెక్టర్ యాష్మిన్ భాషా అన్నారు. పీఆర్టీయూటీఎస్ ఉపాధ్యాయ సంఘం ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా ఇండియన్ రెడ్ క్రాస్ సోసైటీతో కలిసి శుక్రవారం నిర్వహించిన రక్తదాన శిబిరం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి కలెక్టర్ హాజరై మాట్లాడారు. ప్రస్తుత పరిస్థితులలో విద్యా బోధన ఉపాధ్యాయులకు సవాలుగా మారిందని, పిల్లలు సెల్ ఫోన్లకు అలవాటు పడి చదువుపై దృష్టి పెట్టడం లేదన్నారు. రక్తదానం చేసిన పీఆర్టీయూ జిల్లా అధ్యక్షుడు యాళ్ల అమర్ నాథ్‌రెడ్డితోపాటు 33 మంది ఉపాధ్యాయులను కలెక్టర్ అభినందించి, వారికి సర్టిఫికెట్లను అందించారు. ఈ కార్యక్రమంలో పీఆర్టీయూ అధికార పత్రిక పంచాయతీరాజ్ ఉపాధ్యాయ సంపాదకవర్గ సభ్యులు జాలి మహేందర్ రెడ్డి, ఇండియన్ రెడ్డి క్రాస్ సోసైటీ ప్రతినిధులు పాల్గొన్నారు.

రావికుంట నిండితే రాసుల పంట

- వేసవి ప్రారంభంలోనే ఎండుతున్న కుంట
- తూమును మూసివేసిన వైనం
- సుమారు 200ల ఎకరాల సాగు
- మత్సకారులకు ఉపాధి కరువు



ఎండుతున్న రావి కుంట

నవతెలంగాణ-రాయికల్

వానాకాలంలో ఎలాగోలా పంటలు సాగు చేసిన యాసంగిలో మాత్రం భూములు బీడుగా ఉండాల్సిందే.. గతంలో కురిసిన భారీ వర్షాలకు చెరువులు కుంటలు నిండినప్పటికీ వేసవి ప్రారంభంలోనే ఆ గ్రామంలోని కుంట పూర్తిగా ఎండిపోవస్తుంది. దేవుడు వరం ఇచ్చినా పూజారి ఇవ్వని చందంగా మారింది మండలంలోని అయోధ్య గ్రామంలోని రావి కుంట కథ..

నాలుగు సంవత్సరాల క్రితం ప్రభుత్వ ఆదేశాలతో ఎస్ఆర్ఎస్పీ కెనాల్ నీటి ద్వారా అనుసంధానం చేసి నీటి కొరత లేకుండా చూడాలని 7 ఎల్‌డీ 53 కెనాల్‌కు తూము ఏర్పాటు చేసిన అధికారులు ఆ కుంటకు నీటిని మళ్లించడంలో విఫలమయ్యారని ప్రభుత్వం ఆదేశాలిచ్చినా అధికారులు అమలు చేయలేకపోయారని పలువురు రైతులు



పచ్చదనం కోల్పోతున్న వరిపొలం

ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

సర్వే నంబర్ 1109,1110లో సుమారుగా 9 ఎకరాల విస్తీర్ణంలో ఈ కుంట ఉంది. గతంలో కొందరు కుంట(చెరువు) ఆక్రమణకు ప్రయత్నించి మత్తడిని కూల్చివేసే ప్రయత్నం చేయగా ఎమ్మెల్సీ జీవన్ రెడ్డి కల్పించుకొని రైతులకు అండగా నిలబడి మత్తడి నిర్మాణానికి సహకారం అందించారు. కూల్చివేసిన మత్తడిని రైతులు పునర్నిర్మించుకున్నారు.

వేసవి ప్రారంభంలోనే ఎండుతున్న కుంట

వేసవి కాలం ప్రారంభంలోనే కుంట పూర్తిగా ఎండిపోతుండటంతో రైతులు ఆందోళనకు గురవుతున్నారు. కుంటలో నీరుంటే తప్పా ఈ ఎండలకు పంటలు సాగు చేసుకోలేమని ప్రభుత్వం,ప్రజా ప్రతినిధులు స్పందించి కుంట నింపేందుకు వెంటనే తగు ఏర్పాట్లు చేయాలనీ రైతులు కోరుతున్నారు.

200ల ఎకరాల వరకు సాగు



కుంట నిండితే ఆయకట్టుతో పాటు పరిసర ప్రాంతంలో భూగర్భ నీటి మట్టం పెరుగుతుంది. దాదాపు 200ల ఎకరాల వరకు సాగుకు ఢోకా ఉండదు. గతంలో అధికారులు దృష్టికి తీసుకెళ్ళాం, కానీ ఏలాంటి చర్యలు తీసుకోలేదు.

-(బదాల భూమారెడ్డి-రైతు)

గ్రామంలో నీటి కొరత రాదు



కుంటలోకి నీటిని మళ్లించి నిలువ చేయడంతో సాగుతో పాటు రానున్న వేసవిలో తాగునీటి కొరత ఉండదు. భూగర్భ జలం పెరిగి చేద, బోరు బావులు ఎండి పోకుండా ఉంటాయి. అధికారులు స్పందిం చి నీటితో కుంట నింపేందుకు ముందస్తు చర్యలు చేపట్టకపోతే తాగు, సాగు నీటి కష్టాలు తప్పవు.

-(అమర గొండ శివకుమార్-గ్రామస్తుడు)

తూమును మూసివేశారు



7ఎల్‌డీ 53 కెనాల్‌కు ఏర్పాటు చేసిన తూము నుంచి ఇప్పటి వరకు కుంట(రావిచెరువు) లోకి ఒక చుక్క నీరు అందలేదని, కెనాల్ నుండి ఒర్రెలోకి నీరు వెళ్లేందుకు రైతులం పైపులను సైతం కొనుగోలు చేశాం, ఒర్రె(కాలువ)ద్వారా మామిడి ఎల్లయ్య కుంటకు నీరు వెళ్లే ప్రక్రియకు ఒకరిద్దరు అడ్డు పడుతూ తూమును మూసివేశారు.అధికారులు,పాలకులు స్పందించి కుంటలోకి నీరు చేరే ఏర్పాట్లు చేస్తేనే ఈ వేసవిలో పంటలు పండించుకోగలం.

- (ఏనుగు రవీందర్-రైతు)

చేపల పెంపకానికి ఉపాధి దొరుకుతుంది



రావి చెరువు(కుంట)లో నీరు లేక ఉన్న చేపలు చనిపోతున్నాయి. కెనాల్ ద్వారా చెరువు నింపెందుకు స్థానిక ఎమ్మెల్సీ జీవన్ రెడ్డి, ఎమ్మెల్యే డా.సంజయ్ కుమార్ చొరవ తీసుకోవాలి. చేపల పెంపకానికి మాకు ఉపాధి లభిస్తుంది.

-(రొద్ద బక్కయ్య-మత్స్య కారుడు)

జిల్లాలో 16 మంది ఎస్సైల బదిలీ

నవతెలంగాణ-జగిత్యాలటౌన్

జగిత్యాల జిల్లాలో పని చేస్తున్న 16 మంది ఎస్ఐలను వివిధ పోలీస్ స్టేషన్‌లకు బదిలీ చేస్తూ జగిత్యాల జిల్లా ఎస్పీ సన్ ప్రీత్‌సింగ్ శుక్రవారం ఉత్తర్వులు జారీ చేశారు. బుగ్గారంలో ఎస్సైగా విధులు నిర్వహిస్తున్న ఎస్.సందీప్ కొడిమ్యాలకు, ఇక్కడ పని చేస్తున్న వెంకట్రావు జగిత్యాల డీసీఆర్‌బీకి, జగిత్యాల డీఎస్‌బీ ఎ.అనిల్ వెల్గటూర్‌కు, వెల్గటూర్ ఎస్సై కె. శ్వేత కోరుట్ల ఎస్సై2 గా ఇక్కడ ఉన్న ఇంద్రసేనారెడ్డి జగిత్యాల టౌన్ ఎస్సై -2గా బదిలీ అయ్యారు. ధర్మపురి ఎస్సై -2 రామకృష్ణ పెగడపల్లికి ఇక్కడ విధులు నిర్వహిస్తున్న చిర్ర సతీష్ గొల్లపల్లికి, గొల్లపల్లి ఎస్సై నరేష్ కుమార్ జగిత్యాల సీసీఎస్‌కు, జగిత్యాల డీఎస్బీలో పని చేస్తున్న శ్రీధర్‌రెడ్డి బుగ్గారం, కథలాపూర్ ఎస్సై పి. కిరణ్ కుమార్ మల్లాపూర్, ఇక్కడ పని చేస్తున్న నవీన్ కుమార్ కథలాపూర్‌కు బదిలీ అయ్యారు. జగిత్యాలటౌన్ ఎస్సై అబ్దుల్ రహీం మల్యాల ఎస్సై 1, ఇక్కడ పనిచేస్తున్న తీగెల అశోక్ డీఎస్బీ జగిత్యాలకు, ధర్మపురిలో పని చేస్తున్న ఎస్సై పి. దత్తాద్రి జగిత్యాలటౌన్ -1గా, నిజామాబాద్ పోలీస్ కమిషనరేట్ రెంజల్ ఎస్సై ఉదయ్‌కుమార్ ధర్మపురి ఎస్సై-1గా, నిర్మల్ జిల్లా మామడ ఎస్సై శ్రీకాంత్ డీఎస్బీ జగిత్యాలకు బదిలీ చేస్తూ జిల్లా ఎస్పీ ఉత్తర్వులు జారీ చేశారు. ఇటీవలి కాలంలో జిల్లాలో ఇంత పెద్ద మొత్తంలో ఎస్సైల బదిలీలు కావడం చర్చనీయాంశంగా మారింది.

గృహలక్ష్మి కోసం వివరాలు సేకరణ

నవతెలంగాణ-ఇబ్రహీంపట్నం



వివరాలు స్వీకరిస్తున్న అధికారి

ప్రభుత్వం ప్రవేశపెట్టిన ఆరు గ్యారెంటీలలో ఒకటైన గృహలక్ష్మి పథకంలో భాగంగా శుక్రవారం అధికారులు వివరాలను సేకరించారు. ఇబ్రహీంపట్నం గ్రామ పంచాయతీ కార్యాలయం ఆవరణంలో గ్రామస్తుల వివరాలను విద్యుత్ అధికారులు స్వీకరించారు. ఇంటింటికి తిరిగి కరెంట్ యూనిట్లు 200లోపు ఉన్నవారికి ఫ్రీగా కరెంటు ఇవ్వడం కోసం వివరాలు సేకరించారు. ఈ కార్యక్రమంలో జిల్లా యూత్ కాంగ్రెస్ ఉపాధ్యక్షులు కాస సంజీవ్‌కుమార్, ఎంపీటీసీ బోర్గం వివేకవర్ధిని మహేష్, తలారి ఆనంద్, ఏలేటి జనార్ధన్, రాగులు గణేష్, నాయిని గంగాధర్, బిచ్చల గంగారం, పాల్గొన్నారు.

ఆరోగ్య గ్రామాల కోసం డ్రై డే

జగిత్యాల కలెక్టర్ యాస్మిన్ భాష

నవతెలంగాణ- కొడిమ్యాల



మాట్లాడుతున్న కలెక్టర్ యాస్మిన్‌భాషా

పరిసరాల పరిశుభ్రతతోనే గ్రామాలు ఆరోగ్యంగా ఉంటాయని జగిత్యాల కలెక్టర్ షేక్ యాస్మిన్ భాష అన్నారు. శుక్రవారం మండలంలోని పూడూరు గ్రామంలో స్పెషల్ డ్రై డే క్రమంలో పాల్గొని మాట్లాడుతూ.. ఇంటి పరిసరాల్లో నీటి నిల్వలు ఉండటం వల్ల దోమలు, ఈగలుతో పరిసరాలు అపరిశుభ్రంగా తయారవుతాయని తెలిపారు. వైద్య సిబ్బందితో సహకరించి పరిసరాలు పరిశుభ్రంగా ఉంచుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో పద్మజ, ఎంపీఓ ప్రవీణ్, వైద్యాధికారి పరమేశ్వరి, సిహెచ్ఓ రాజశేఖర్, ప్రత్యేక అధికారి మణిదీప్ కార్యదర్శి మనోహర్‌రెడ్డి సిబ్బంది పాల్గొన్నారు.

ఎస్పీ కార్యాలయం ఎదుట ఓ యువతి ఆత్మహత్యాయత్నం

నవతెలంగాణ-జగిత్యాలటౌన్



పోలీసులతో యువతి

ఎస్పీ కార్యాలయం ఎదుట ఓ యువతి పెట్రోల్ పోసుకుని ఆత్మహ త్యాయత్నం చేసింది. అక్కడే ఉన్న కొంతమంది పోలీస్ సిబ్బంది గమనించి యువతీ నుంచి పెట్రోల్ డబ్బాను లాగేసుకున్నారు. పెళ్లి చేసుకుంటానని నమ్మించి ఓ కానిస్టేబుల్ మోసం చేశాడని, ఈ విషయమై ఎన్నిసార్లు ఫిర్యాదు చేసినా పోలీసులు పట్టించుకోవడం లేదని యువతి ఆరోపించింది. అందుకే ఆత్మహత్య చేసుకునేందుకు సిద్ధపడినట్లు తెలిపింది. అయితే ఆరోపణలు ఎదుర్కొంటున్న సదరు కానిస్టేబుల్ మల్యాల పోలీస్ స్టేషన్‌లో విధులు నిర్వర్తిస్తున్నట్లు సమాచారం.

రాష్ట్ర స్థాయి అథ్లెటిక్స్ పోటీలకు గోవిందారం పాఠశాల విద్యార్థి ఎంపిక

నవతెలంగాణ-డెస్క్

జిల్లా స్థాయి అథ్లెటిక్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో మెట్‌పల్లిలో నిర్వహించిన పోటీలలో మేడిపల్లి మండలంలోని గోవిందరం పాఠశాల విద్యార్థులు అండర్-14 విభాగంలో 400 మీటర్ల పరుగు పందెంలో బి. రుచిత ప్రథమ స్థానంలో నిలిచింది. అండర్ 12 లో 600 మీటర్ల పరుగు పందెంలో బి. అవంతిక ద్వితీయ స్థానం, విగ్నేష్ తృతీయ స్థానంలో నిలిచారు. మెడల్స్ సాధించిన విద్యార్థులను పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఎండి ఆస్పక్ హుస్సేన్, వ్యాయామ ఉపాధ్యాయుడు ప్రశాంత్, ఉపాధ్యాయులు అభినందించారు. 400 మీటర్ పరుగుపందెంలో ప్రథమ స్థానంలో నిలిచిన రుచిత 7వ తరగతి రాష్ట్ర స్థాయి పోటీలకు ఎంపికైనట్లు వ్యాయామ ఉపాధ్యాయుడు ప్రశాంత్ తెలిపారు. భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో జరిగే రాష్ట్ర స్థాయి పోటీలలో పాల్గొననున్నట్టు తెలిపారు.

ఆశావర్కర్ల పెండింగ్ పారితోషికాలు చెల్లించాలి

కలెక్టరేట్ ఎదుట ఆశాల ఆందోళన



నవతెలంగాణ-జగిత్యాల

ఆశావర్కర్లకు డిసెంబర్, జనవరి రెండు నెలల పెండింగ్ పారితోషికాలు తక్షణమే చెల్లించాలని జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు ఆర్మూర్లతో మెట్టు మమత ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. సమ్మె సందర్భంగా ఆశావర్కర్‌లకు గత ప్రభుత్వం ఇచ్చిన హామీలు అమలు చేయాలని కోరుతూ కలెక్టరేట్ ఎదుట శుక్రవారం ధర్నాకు దిగారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. రెండు నెలలు దాటినా ఇంకా వేతనాలు రాలేదని పేర్కొన్నారు. 18 ఏండ్లుగా బడుగు, బలహీన వర్గాలకు చెందిన వారు. దీనికి నేటికీ కనీస వేతనం రాలేదన్నారు. కనీసం ఫిక్సిడ్ వేతనం కూడా ప్రభుత్వం ఇంకా నిర్ణయం చేయలేదన్నారు. ప్రభుత్వం చెల్లిస్తున్న చాలీచాలని అతి తక్కువ పారితోషకాలు కూడా సకాలంలో రాకపోవడంతో అనేక ఆర్థిక ఇబ్బందులకు గురౌతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. పెండింగ్ పారితోషికాలు తక్షణమే చెల్లించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ప్రమాద బీమా సౌకర్యం రూ.5 లక్షలు ఇవ్వాలని, ఆశాలకు రిటైర్మెంట్ బెనిఫిట్స్ రూ.5 లక్షలు ఇవ్వాలని, అభయ హస్తం, మహాలక్ష్మి తదితర సంక్షేమ పథకాలన్నింటినీ ఆశాలకు వర్తింప జేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఆశావర్కర్లు జ్యోతి, దివ్య తదితరులు పాల్గొన్నారు.

వేసవి సెలవుల్లోనే బదిలీలు, పదోన్నతులు చేపట్టాలి

ఎస్టీయూ జిల్లా శాఖ కార్యవర్గ సమావేశం తీర్మానం

నవతెలంగాణ-జగిత్యాల: రాష్ట్రంలో పని చేస్తున్న ఐదు లక్షల పైబడి ఉద్యోగ ఉపాధ్యాయులకు రాష్ట్ర రాజధానిలో అన్ని విభాగాలతో కూడిన ప్రత్యేక సూపర్ స్పెషాలిటీ హాస్పిటల్ నిర్మించాలని స్టేట్ టీచర్స్ యూనియన్ (ఎస్టియు) జిల్లా కార్యవర్గ సమావేశం తీర్మానించింది. శుక్రవారం స్థానిక విద్యానగర్‌లోని ఎస్టియు భవన్‌లో జిల్లా అధ్యక్షుడు మచ్చ శంకర్ అధ్యక్షతన జిల్లా శాఖ కార్యవర్గ సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యదర్శి సీర్దంచ రవీందర్, జిల్లా ప్రధాన కార్యదర్శి బైరం హరికిరణ్, జిల్లా నాయకులు బండి శ్రీనివాస్, మేకల ప్రవీణ్, శివ రామకృష్ణ, గంగాధర్, తిరుపతి రెడ్డి, నరేశ్, పాల్గొన్నారు.

క్రమశిక్షణనే విద్యార్థులకు ఆభరణం

నవతెలంగాణ -మెట్‌పల్లి :విద్యార్థులు క్రమశిక్షణ, మంచినడవడికతో జీవితంలో ఉన్నత స్థానానికి చేరవచ్చని ఏడీఈ మనోహర్ అన్నారు. శుక్రవారం మెట్‌పల్లి మనోహర్ గార్డెన్‌లో జరిగిన ప్రభుత్వ జూనియర్ కళాశాల వార్షికోత్సవానికి ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. విద్యార్థులు విద్యతోపాటు చక్కటి క్రమశిక్షణ, వినయ విధేయతలతో పాటు, సమయ పాలన అలవర్చుకున్నప్పుడే జీవితంలో మంచి గుర్తింపు పొందుతారన్నారు. కళాశాల ప్రిన్సిపల్ రావులపల్లి వెంకటేశ్వరరావు మాట్లాడుతూ విద్యార్థులు గత సంవత్సరంలో మంచి ఫలితాలు సాధించి, జాతీయ రాష్ట్ర స్థాయి పోటీ పరీక్షల్లో ప్రైవేటు కళాశాలకు ధీటుగా ర్యాంకులు సాధించారన్నారు. డివిజన్ స్థాయిలో పదవ తరగతి విద్యార్థులకు నిర్వహించిన టాలెంట్ టెస్టులో విజేతలకు బహుమతులతో పాటు జ్ఞాపికలను అందజేశారు.అనంతరంవిద్యార్థుల ఆట పాటలు చూపరులను ఆకట్టుకొన్నాయి. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయ బృందం, విద్యార్థులు, తల్లితండ్రులు పాల్గొన్నారు.

యథేచ్ఛగా కలప వ్యాపారం

- నాలుగు చెట్లకు పర్మిషన్ తీసుకుని పెద్ద మొత్తంలో చెట్ల నరికివేత
- వాల్టా చట్టానికి తూట్లు
- నిద్ర వ్యవస్థలో ఆయా శాఖల అధికారులు
- ఫారెస్ట్ అధికారి వసతి గృహానికి కూతవేటు దూరంలోనే కలప వ్యాపారం





నవతెలంగాణ-వెల్గటూర్

వెల్గటూర్ మండలంలో కలప వ్యాపారం యథేచ్ఛగా సాగుతనే ఉంది. నాలుగు చెట్లకు పర్మిషన్ తీసుకుని పెద్దఎత్తున చెట్లను నరికివేస్తున్నారు. దీంతో కలప వ్యాపారం చేసే వారితో ఆయా శాఖాల అధికారులు సత్సంబంధాలు ఉన్నాయనే ఆరోపణలు వినిపిస్తున్నాయి.

గత బీఆర్ఎస్ ప్రభుత్వం హరితహారం కార్యక్రమాన్ని చేపట్టి గ్రామ గ్రామానా మొక్కలు నాటుతుంటే మరో పక్క కొందరు వ్యాపారులు ధనార్జనే ధ్యేయంగా చెట్లను ఇష్టానుసారంగా నరికివేస్తూ అక్రమ రవాణా కొనసాగిస్తున్నారు. దీంతో ప్రభుత్వ ఆదాయానికి గండి కొడుతున్నారు.

వెల్గటూర్ మండల పరిధిలోని ఆయా గ్రామల్లో పరిసరాల ప్రాంతాల్లో కొద్ది రోజులుగా కొందరు వ్యాపారులు అనుమతుల పేరిట ఒక్కో చెట్టుకు ఆన్ లైన్‌లో రూ.500 వందల చొప్పున చలాన్ కడ్తున్నామంటూ గ్రామాల్లోన్ని చెట్లను నరికి వేస్తూ లారీలతో లోడ్ చేసి ఇతర ప్రాంతాలకు రాత్రుళ్ల తరలిస్తున్నారు. అటు రెవెన్యూ, అటవీ శాఖ, పోలీసు అధికారులకు సమాచారం ఉన్నా తెలిసి చూసీచూడనట్లు వ్యవహరిస్తున్నారనే ఆరోపణలు వినిపిస్తున్నాయి. వ్యాపారులు ఇచ్చే మామూళ్లకు అలవాటు పడిన సంబంధించిన అధికారి పట్టించుకోవడం లేదనే ఆరోపణలు వినిపిస్తున్నాయి. అటవీశాఖ అధికారి ఏర్పాటు చేసుకున్న ఓ ప్రయివేట్ వసతి గృహానికి సమీపంలో సుమారు 200మీటర్ల దూరంలో కలప అక్రమ దందా నిర్వహిస్తున్న ఆ అధికారి తనిఖీలు చేయకపోవడంపై సర్వత్రా విమర్శలు వెల్లువెత్తుతున్నాయి.

'చెట్ల నరకివేతకు అడ్డుకట్ట వేయాలి'

చెట్ల నరికివేత వల్లన అనావృష్టి ఏర్పడుతుంది. చెట్లను నరకడం వల్ల మానవాళికి ముప్పు వాటిల్లుతుంది. ఒకపక్క తెలంగాణ ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా హరితహారం మొక్కలు నాటుతున్న మరోపక్క చెట్లకు కోతకు గురికావడం జరుగుతున్నది. యథేచ్ఛగా కలపను నరికి ట్రాక్టర్ల ద్వారా దర్జాగా సరఫరా చేస్తున్నారు. అనుమతి లేని ఇటుక బట్టీలకు, కట్టెల మిషిన్‌లకు అక్రమంగా కలపను తరలిస్తున్నారు. రాష్ట్ర ప్రభుత్వం హరితహారం పేరుతో మొక్కలను వేల కోట్లు పెట్టి మొక్కలను నాటుతుంటే అధికారుల అండదండలతో అక్రమార్కులు విచ్చలవిడిగా చెట్లను నరికి కలపను యథేచ్ఛగా అమ్ముతూ పర్యావరణనికి తూట్లు పెడుతున్నారు. చెట్ల నరురుతున్న అక్రమార్కులపై ఉన్నత అధికారులు చర్యలు తీసుకొని చెట్లను పరిరక్షించాలని సమీప గ్రామాల ప్రజలు కోరుతున్నారు.

ఆటో కార్మికులను ప్రభుత్వం ఆదుకోవాలి

కోరుట్ల ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్

నవతెలంగాణ -మెట్‌పల్లి

ఉచిత బస్ ప్రయాణం వల్ల ఆటో కార్మికులు ఉపాధి కోల్పోతున్నారని వారిని ప్రభుత్వం ఆదుకోవాలని కోరుట్ల ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్ అన్నారు. నియోజకవర్గ ఆటో డ్రైవర్ల కోరిక మేరకు శుక్రవారం అసెంబ్లీ సమావేశాలకు ప్లాకార్డు చేతబట్టి ఆటోలో అసెంబ్లీకి వరకు ప్రయాణించి వారికీ మద్దత్తు ప్రకటించారు.ఉచిత బస్ పథకంతో రాష్ట్రంలో వేలాది మంది ఆటో కార్మికులు ఉపాధి కొల్పోయారని, కనీసం పొట్టగడిచే పరిస్థితి లేదన్నారు. ప్రభుత్వం మంచిమనసుతో అలోచించి ప్రభుత్వం తరుపున వారిని ఆదుకోవాలన్నారు. ఆటో కార్మికులకు మద్దతుగా అసెంబ్లీ లోపల ప్రశ్నిస్తామని తెలిపారు.

క్యాంపస్ టు కార్పొరేట్

నవతెలంగాణ-జగిత్యాలటౌన్

ప్రభుత్వ మహిళా డిగ్రీ కళాశాల జగిత్యాల టి.ఎస్ కే సి.టాస్క్ ఆధ్వర్యంలో ఒకరోజు నైపుణ్య అభివృద్ధి శిక్షణా కార్యక్రమం శుక్రవారం నిర్వహించారు. ఈ సందర్భంగా కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ వై. సత్యనారాయణ మాట్లాడుతూ.. కళాశాలలో విద్యార్థి జీవితంలో ఉన్నప్పుడే రకరకాల నైపుణ్యాలను నేర్చుకొని, ఉద్యోగ జీవితంలో వాటిని ఉపయోగించుకొని భవిష్యత్తులో రాణించాలని వారు సూచించారు. ఈ నైపుణ్యాభివృద్ధి శిక్షణ కార్యక్రమానికి అబ్దుల్ వాసిక్ రిసోర్స్ పర్సన్‌గా వ్యవహరిస్తూ ఉద్యోగ సాధనలో విద్యార్థులకు అవసరమైనటువంటి అనేక నైపుణ్యాలను చక్కగా వివరించారు. ఈ కార్యక్రమంలో టాస్క్ రీజనల్ మేనేజర్ ఏ.గంగా ప్రసాద్, అధ్యాపకులు డాక్టర్ ఏ జ్యోతిలక్ష్మి, డాక్టర్ ఎం శ్రీనివాస్ రెడ్డి, ఆర్ శ్రీనివాస్, కళాశాల టీఎస్‌కేసి మెంటార్ జీ.తిరుపతి పాల్గొన్నారు.

పారిశుధ్యంపై ఇంటింటి అవగాహన

నవతెలంగాణ -మెట్‌పల్లి



ర్యాలీ తీస్తున్న పంచాయతీ సిబ్బంది

మెట్‌పల్లి మండలం ఆత్మనగర్ గ్రామంలో ప్రత్యేక పారిశుధ్య కార్యక్రమంలో భాగంగా శుక్రవారం ఇంటింటి అవగాహన కార్యక్రమాన్ని చేపట్టారు. గ్రామంలో ర్యాలీ నిర్వహించి పరిసరాల పరిశుభ్రత ఆవశ్యకతను, మరుగుదొడ్ల ఉపయోగం, ఇంకుడు గుంతల వాడకం గురించి అవగాహన కల్పించారు. కార్యక్రమంలో పంచాయతీ సెక్రటరీ నిజమోద్దీన్, పంచాయతీ సిబ్బంది, అంగన్‌వాడీ టీచర్ల, ఆశకార్యకర్తలు, మహిళలు పాల్గొన్నారు.

గల్ఫ్ కార్మికుల సంక్షేమానికి కట్టుబడి ఉన్నాం

ఎమ్మెల్సీ జీవన్ రెడ్డి

నవతెలంగాణ-జగిత్యాలటౌన్



సమగ్ర ఎన్నారై పాలసీతో కూడిన గల్ఫ్ కార్మికుల సంక్షేమ బోర్డు ఏర్పాటు చేయడానికి తమ ప్రభుత్వం కట్టుబడి ఉన్నదని కరీంనగర్ పట్టభద్రుల ఎమ్మెల్సీ తాటిపర్తి జీవన్‌రెడ్డి అన్నారు. టీపీసీసీ ఎన్నారై సెల్ చైర్మన్ డాక్టర్ బి.ఎం వినోద్ కుమార్, టీపీసీసీ ఎన్నారై సెల్ కన్వీనర్ మంద భీంరెడ్డి, వలస కార్మికుల నాయకురాలు సిస్టర్ లిజీ జోసెఫ్ శుక్రవారం జీవన్ రెడ్డిని ఆయన నివాసంలో కలిసి ఈ బడ్జెట్‌లో గల్ఫ్ సంక్షేమానికి తగిన నిధులు కేటాయించాలని వినతిపత్రం సమర్పించారు. అసెంబ్లీ లాబీలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, ఉప ముఖ్యమంత్రి మల్లు బట్టి విక్రమార్క, పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబులను కలిసి గల్ఫ్ సంక్షేమం అంశాన్ని వారి దృష్టికి తీసుకెళ్తానని జీవన్‌రెడ్డి భరోసా ఇచ్చారు.

అసెంబ్లీ సమావేశాలకు ఆటోలో వెళ్లిన ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీ

నవతెలంగాణ -జగిత్యాల టౌన్



ఆటోలో ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీ

అసెంబ్లీ సమావేశాలకు జగిత్యాల బీఆర్ఎస్ ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్ కుమార్ హైదరాబాద్ ఎమ్మెల్యే క్వార్టర్స్ దగ్గర నుంచి అసెంబ్లీకి ఆటోలో ప్రయాణం చేశారు. ఆటో కార్మికులకు మద్దతుగా ఆటోలో ప్రయాణం చేసి మద్దతు తెలిపారు. రాష్ట్రంలో మరణించిన ఆటో కార్మికులకు రూ.10 లక్షల ఎక్స్‌గ్రేషియా ప్రభుత్వం ప్రకటించాలని ఎమ్మెల్యే డిమాండ్ చేశారు.

సీఎంకు వివాహ ఆహ్వాన పత్రిక అందజేత

నవతెలంగాణ-మెట్‌పల్లి



కోరుట్ల నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్‌చార్జి జువ్వాడి నర్సింగరావు కుమార్తె వివాహం సందర్భంగా హైదరాబాద్‌లో సీఎం రేవంత్‌రెడ్డిని కలిసి వివాహ ఆహ్వాన పత్రికను శుక్రవారం అందజేశారు.

బీఆర్ఎస్‌కు మండల అధ్యక్షుడు గంగ ప్రసాద్ రాజీనామా

నవతెలంగాణ-డెస్క్



బీఆర్ఎస్ కథలాపూర్ మండల అధ్యక్షుడు గంగ ప్రసాద్ ఆ పార్టీకి రాజానామా చేశారు. పార్టీలో ఎన్నో సేవలు చేసినప్పటికీ విలువ లేదని, సేవ చేసిన వారికి గుర్తింపు లేదని ఈ నిర్ణయం తీసుకున్నట్టు పేర్కొన్నారు.

మల్లాపూర్ ఎస్ఐ నవీన్‌కుమార్ బదిలీ

నవతెలంగాణ-మల్లాపూర్



మల్లాపూర్ మండల ఎస్సై నవీన్‌కుమార్ కథలాపూర్ మండల ఎస్సైగా శుక్రవారం బదిలీ అయ్యారు. ఈ సందర్భంగా ఎస్సై నవీన్ కుమార్ మండలంలో రెండు సంవత్సరాలుగా విధులు నిర్వహించారు. కాగా కథలాపూర్ ఎస్ఐగా విధులు నిర్వహిస్తున్న పబ్బ కిరణ్‌కుమార్ మల్లాపూర్ ఎస్సైగా బాధ్యతలు స్వీకరించనున్నారు.

సరస్వతి శిశు మందిర్‌లో ఉచిత దంత వైద్య శిబిరం

నవతెలంగాణ-కోరుట్ల



విద్యార్థులను పరీక్షిస్తున్న వైద్యులు

పట్టణంలోని సరస్వతి శిశుమందిరంలో లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో వినాయక డెంటల్ కేర్ డాక్టర్ ఆడెపు అనురాగ్ ఉచిత దంత వైద్య శిబిరాన్ని నిర్వ హించారు. విద్యార్థులకు దంత పరీక్ష నిర్వహించి, దంత సమస్యలపై అవగాహన చేశారు. కార్యక్రమంలో పాఠశాల కరస్పాండెంట్ నీలి శ్రీనివాస్, కౌన్సిలర్ అడెపు కమల, నాయకులు మధు, అడెపు ఆనంద్, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

ఫిచర్మెన్ అధ్యక్షుడుగా రాజేందర్

నవతెలంగాణ-కోరుట్ల : కోరుట్ల నియోజకవర్గ ఫిచార్మెన్ కాంగ్రెస్ అధ్యక్షుడిగా రాజేందర్‌ను నియమించినట్టు జిల్లా చైర్మెన్ తోపారపు రజినీకాంత్ తెలిపారు. ఈ సంద ర్భంగా రాజేందర్ మాట్లాడుతూ.. నియోజకవర్గంలో ప్రతి సభ్యుడికి అందుబాటులో ఉండి సేవ చేస్తానని అన్నారు.

BEFORE THE DEPUTY REGISTRAR OF CHITS/ARBITRATION KARIMNAGAR ABR NO. KA322 OF 2023

**Manair Chits Pvt Ltd.
Rep/By it's Foreman/Manager
Karimnagar.**

.... Disputant

VERSUS

SRINIVAS VUTHURI & others

Opponent No.1). Srinivas Vuthuri, S/o: Surender, Age: 51, Occu: Business, R/o:H.NO. 3-1-47. Vill: Malyal, Mdl : Malyal, Dist: Jagityal, Telanagana, 505452, Mobile: 9440436253

........Opponents

Take notice that the above disput is filed against you and others for Recovery of money. Several times notices were issued to you. But you failed to receive the same. The above dispute is posted on **29-02-2024** for your appearance. On that day you have to appear in person **at 2:00 P.M. to 4:00P.M.** Before the deputy registrar of chits referred above. Otherwise the case will be decided ex-parte.

**Sd/-
Deputy Registrar of chits/ Arbitration
Karimnagar**

BEFORE THE DEPUTY REGISTRAR OF CHITS/ ARBITRATION KARIMNAGAR ABR NO. KA323 OF 2023

**Manair Chits Pvt Ltd.
Rep/By it's Foreman/Manager
Karimnagar.**

.......Disputant

VERSUS

Srinivas Chetla & others

Opponent No.1). Srinivas Chetla, S/o: Laxmirajam, Age: 49, Occu: Business, R/o:H.No. 3-2, Vill: Vengalai Pet, Mdl : Pegadapally, Jagityal, Telangana, 505532, Mobile: 9441731395.

Opponent No.2). Bhoomaiah Chetla, S/o: Laxmirajam, Age: 52, Occu: Business, R/o:H.No. 3-2, Vill: Vengalaipet, Mdl : Pegadapally, Jagityal, Telangana, 505532,Mobile: 9441908486.

.......Opponents

Take notice that the above disput is filed against you and others for Recovery of money. Several times notices were issued to you. But you failed to receive the same. The above dispute is posted on **29-02-2024.** for your appearance. On that day you have to appear in person **at. 2:00 P.M. to 4:00 P.M.** Before the deputy registrar of chits referred above. Otherwise the case will be decided ex-parte.

**Sd/-
Deputy Registrar of chits/ Arbitration
Karimnagar**

మర్దనపేటలో దొంగల బీభత్సం


స్థలాన్ని పరిశీలిస్తున్న పోలీసులు

నవతెలంగాణ - కొనరావుపేట : తాళం వేసిన రెండు ఇండ్లలో దుండగులు చోరీకి పాల్పడిన ఘటన మండలంలో మర్తన్నపేట గ్రామంలో శుక్రవారం చోటుచేసుకుంది. బాధితుల వివరాల ప్రకారం గ్రామానికి చెందిన బోనాల నరసింగం దంపతులు సిరిసిల్లలో నివసిస్తున్న తన కొడుకు రమేష్ విదేశాల నుంచి తిరిగి వచ్చిన నేపథ్యంలో కలవడానికి గురువారం సాయంత్రం కొడుకు ఇంటికి వెళ్లి, రాత్రి అక్కడే ఉన్నారు. శుక్రవారం తెల్లవారుజామున ఇంట్లో దొంగలు పడ్డారని స్థానికులు సమాచారం ఇవ్వడంతో వచ్చి చూసేసరికి బీరువా, తదితర వస్తువులు చిందరవందరగా పడి ఉన్నాయి. 5తులాలకు పైగా బంగారం, ఇరవై తులాల వెండి పట్టి గొలుసులు, రూ.25వేలు చోరీకి గురైనట్టు బాధితులు చెబుతున్నారు. అదే గ్రామానికి చెందిన మోకానపల్లి లక్ష్మి ఇంట్లో రూ.3వేలు దొంగిలించారు. ఘటనా స్థలానికి డీఎస్పీ నాగేంద్రచారి, సీఐ కిరణ్‌కుమార్, ఏఎస్ఐ శ్రీనివాసరెడ్డి చేరుకుని దొంగతనం జరిగిన ఇంటిని పరిశీలించారు. క్లూస్ టీం, డాగ్ స్క్వార్డు ప్రత్యేక బృందాలతో ఆధారాల సేకరణ పనిలో ఉన్నారు.

ఇంకుడు గుంత... తీరని చింత..!

- వాడకంలో లేని ఇంకుడు గుంతలు
- అసంపూర్తి పనులకు బిల్లులు స్వాహా..?

నవతెలంగాణ - చందుర్తి :

ఈ ఇంకుడు గుంత మర్రిగడ్డ గ్రామంలోని పెరుక రాములు ఇంటి వద్ద నిర్మాణం చేపట్టారు. మరో వ్యక్తి నర్సయ్య కూడా ఇంకుడు గుంత నిర్మాణం చేపట్టాడు. ఇది మర్రిగడ్డ గ్రామంలో ఇద్దరి పరిస్థితి కాదు ఏకంగా 50వరకు అసంపూర్తిగా ఇంకుడు గుంతలు నిర్మాణం చేపట్టి గుత్తేదారు చేతులు దులుపుకున్నారు. ఈ పరిస్థితి ఒక్క గ్రామంలో కాదు మండలంలోని అన్ని గ్రామాల్లో ఇదే జరిగినట్లుగా నవతెలంగాణ పరిశీలనలో తేలింది.

గ్రామాల్లో మురికి నీరు నిల్వ కుండా ఇంటి పరిసరాలను పరిశుభ్రంగా ఉండడానికి 2019 సంవత్సరంలో పల్లె ప్రగతి కార్యక్రమంలో ఈజీఎస్ ద్వారా ఇంకుడు గుంతల నిర్మాణానికి శ్రీకారం చుట్టగా చందుర్తి మండలంలోని అన్ని గ్రామాల్లో నిర్మాణాలు చేపట్టారు. కానీ అవి నిరుపయోగంగా ఉన్నాయి.

మండలం నాల్గు వేల ఇంకుడు గుంతలు

మండలంలోని 19గ్రామాల్లో పల్లె ప్రగతి కార్యక్రమంలో 4వేల ఇంకుడు గుంతల నిర్మాణం జరిగింది. ఇందులో 70శాతం పైగా నిరుపయోగంగా ఉన్నాయి. అనంతపల్లి, నర్సింగాపూర్, ఆశిరెడ్డిపల్లి, ఎన్‌గల్, జోగాపూర్, సనుగుల, కిష్టంపేట, మర్రిగడ్డ గ్రామాల్లో ఇంకుడు గుంతలు ఉపయోగంలో లేవు.

మర్రిగడ్డలో 50ఇంకుడు గుంతల నిరుపయోగం

మర్రిగడ్డలో 2019 సంవత్సరంలో వంద ఇంకుడు గుంతలు ఉపాధి హామీ నిధులతో నిర్మాణం చేపట్టారు. పల్లె ప్రగతి కార్యక్రమంలో జిల్లా యంత్రాంగం సీరియస్‌గా తీసుకోవడంతో గ్రామానికి చెందిన కొందరు గుత్తేదారులు నామ మాత్రంగా ఇంకుడు కండీల నిర్మాణం చేసి చేతులు దులుపుకున్నారని గ్రామస్తులు చెప్పారు.


నిరుపయోగంగా ఉన్న ఇంకుడు గుంత

బిల్లులు స్వాహా

నామ మాత్రంగా ఇంకుడు గుంతలనిర్మాణ పనులు చేపట్టి వాటికి బిల్లులు మాత్రం కాజేశారు. వాటి నిర్మాణానికి ఈజీఎస్ ద్వారా ఒక్కో ఇంకుడు గుంతకు రూ.3496 చెల్లిస్తారు. మాస్టర్ ద్వారా ఇంటి వాళ్ళు పని చేసుకున్నట్లుగా మరో రూ.800 కుటుంబానికి ఇస్తారు. కానీ గుత్తెదారు వేరే వాళ్లతో పని చేపించి ఇంటి యజమాని వద్ద రూ.వేయి తీసుకున్నట్టు తెలిసింది.

అసంపూర్తి పనులకు ఎంబి రికార్డు ..!

ఉపాధి హామీలో ఎంబీ రికార్డు పూర్తి బాధ్యత స్థానిక మేటు, ఫీల్డ్ అసిస్టెంట్‌లది. వారు జరిగిన పనులకు రికార్డు చేసి పంపిస్తారు. దానికి బిల్లు ఈజీఎస్ చెల్లిస్తుంది. దీంతో అసంపూర్తి పనులకు బిల్లులు చేసి లక్షల రూపాయలు పక్క దారి పట్టినట్లుగా ఈ పనులు చూస్తే తెలుస్తున్నది. ఏకంగా మర్రిగడ్డ గ్రామంలో అసంపూర్తి పనులకు రూ.2లక్షలు స్వాహా చేసారని గ్రామస్తులు కొందరు తెలిపారు. ఒక్క మర్రిగడ్డ గ్రామంలోనే కాదు మండలంలోని అన్ని గ్రామాల్లో అసంపూర్తి పనులకు బిల్లులు కాజేశారని సమాచారం. ఇప్పటికైనా అధికారులు క్షేత్ర స్థాయిలో విచారణ చేపడితే పెద్దఎత్తున అవినీతి బట్టబయలు అయ్యే అవకాశం ఉంది.

పరిశీలిస్తాం : ఏపీవో రాజయ్య

2019లో నేను లేను. 2021వచ్చాను. గతంలో ఎం జరిగిందో నాకు తెలియదు. అయినా అసంపూర్తిగా ఉన్న ఇంకుడు గుంతలను పరిశీలిస్తాం. నిర్మాణం చేపట్టిన వాటిని వాడుకోవాలని ప్రజలకు అవగాహన కల్పిస్తాం. అదేవిధంగా అసంపూర్తి పనులు జరిగితే బిల్లును ఆపేస్తాం..

విద్యుత్ సరఫరాలో అంతరాయం

నవతెలంగాణ- వేములవాడ రూరల్ : వేములవాడ టౌన్-2 ఫీడర్‌లో మరమ్మతుల కారణంగా శనివారం విద్యుత్ సరఫరాలో అంతరాయం కలగనుందని సెస్ ఏఈ శుక్రవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. శనివారం ఉదయం 8గంటల నుండి మధ్యాహ్నం 2గంటల వరకు కోరుట్ల బస్టాండ్ ప్రాంతం నుంచి కట్టు కాలువ వరకు రోడ్డుకు ఇరువైపులా విద్యుత్ సరఫరా నిలిచిపోతుందని తెలిపారు. విద్యుత్ వినియోగదారులు ఈ విషయాన్ని గమనించి, సహకరించగలరని కోరారు.

దుబాయ్‌లో ఘనంగా 'అద్నాన్' కంపెనీ వార్షికోత్సవం



నవతెలంగాణ - వేములవాడ రూరల్ : రుద్రంగి మండల కేంద్రానికి చెందిన ప్రముఖ పారిశ్రామికవేత్త బొల్లి కుమార్ ఆధ్వర్యంలో ప్రారంభించిన అద్నాన్ గ్రూప్ ఆఫ్ కంపెనీ దిగ్విజయంగా 8సంవత్సరాలు పూర్తి చేసుకొని 9వ సంవత్సరంలోకి అడుగుపెట్టింది. ఈ సందర్భంగా దుబాయ్‌లోని ప్రధాన కార్యాలయంలో వార్షికోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ తనయుడు ఆది కార్తీక్ హాజరయ్యాడు. కార్తీక్‌ను అద్నాన్ గ్రూప్ ఆఫ్ కంపెనీ ఎండి బొల్లి కుమార్‌తోపాటు కంపెనీ కార్మికులు శాలువాతో ఘనంగా సన్మానించి పుష్పగుచ్చం అందించారు. అనంతరం కంపెనీ స్టాఫ్‌తోపాటు కార్మికులతో కలసి కేక్ కట్ చేశారు. ఈ సందర్భంగా బొల్లి కుమార్ మాట్లాడుతూ అద్నాన్ కార్ వాష్ కంపెనీ 9వ సంవత్సరంలోకి అడుగుపెట్టిన సందర్భంగా నిర్వహించిన కార్యక్రమానికి కార్తీక్ రావడం చాలా సంతోషంగా ఉందని, అద్నాన్ గ్రూప్ ఆఫ్ కంపెనీ ఇంత విజయవంతంగా ముందుకు వెళ్లడానికి ముఖ్య కారణం కంపెనీ ఉద్యోగులు, సిబ్బంది అన్నారు. నాడు మొదటిసారిగా కంపెనీ ప్రారంభించడానికి ముఖ్య అతిథిగా ప్రస్తుత ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ రావడం, నేడు వార్షికోత్సవ వేడుకలకు ముఖ్య అతిథిగా ఆది కార్తీక్ రావడం, కంపెనీ లాభాల బాటలో నడవడం చాలా సంతోషంగా ఉందన్నాడు. ఈ కార్యక్రమంలో హెచ్‌ఆర్ ఉమ్మెంతల శ్రావణి, బొండ్ల గణేష్, దేశావేని రాకేష్, మేఘా యాదవ్, పాకల్ల రాజ్ కుమార్, గగన్, అశోక్, కొక్కుల వంశీ, బొల్లి కొమురయ్య, వంగల మల్లేష్, పుట్టుకపు మధు, ఎం.రవి, మనోజ్, శ్రీనివాస్ కంపెనీ కార్మికులు పాల్గొన్నారు.

సామాజికోద్యమకారుల కరదీపిక కేవీపీఎస్ డైరీ

కేవీపీఎస్ డైరీ ఆవిష్కరించిన పెద్దపల్లి జిల్లా కలెక్టర్



నవతెలంగాణ - పెద్దపల్లి టౌన్ : 26ఏళ్ల కేవీపీఎస్ సామాజికోద్యమ ప్రస్థానంలో డైరీ ప్రచురించడం వల్ల సామాజికోద్యమకారులకు కరదీపికగా ఉంటుందని కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ అన్నారు. శుక్రవారం జిల్లా కలెక్టర్ కార్యాలయంలో కేవీపీఎస్ 2024 డైరీ కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ ఆవిష్కరించి మొదటి డైరీ ని కెవిపిఎస్ జిల్లా కార్యదర్శి కల్లెపల్లి అశోక్‌కు అందించారు. అనంతరం కల్లెపల్లి అశోక్ మాట్లాడుతూ మహనీయుల జీవిత ముఖ్య ఘట్టాలు రాజ్యాంగం కల్పించిన చట్టాలు జీవోలు ప్రచురించి సామాజికోద్యకారుల చేతుల్లో ఒక కరదీపిక ఉంటుందని అన్నారు. ఉమ్మడి రాష్ట్రంలో కేవీపీఎస్ అనేక సామాజికోద్యమాలు నిర్మించిందన్నారు. కులవివక్ష అంటరానితనం పై ప్రత్యక్ష ప్రతిఘటన ఉద్యమాలు నిర్వహించి అనేక విజయాలు సాధించిందన్నారు. ఆ పోరాటాల వెలుగులో రాజ్యాంగం రిజర్వేషన్లను, ప్రభుత్వ రంగ సంస్థల పరిరక్షణ కోసం ఉద్యమించాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో కార్యక్రమంలో కెవిపిఎస్ జిల్లా అధ్యక్షుడు మొదుంపల్లి శ్రవణ్, ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి జిల్లాల ప్రశాంత్, సిపిఎం పార్టీ ఏరియా కార్యదర్శి సి పెల్లి రవీందర్,మహమ్మద్ ఇమ్రాన్, తదితరులు పాల్గొన్నారు.

రాష్ట్ర పోటీలకు ప్రభుత్వ విద్యార్థుల ఎంపిక



నవతెలంగాణ - పెద్దపల్లి టౌన్ : ఈనెల 10 వ తేదీన భద్రాద్రి కొత్తగూడెంలో జరిగే రాష్ట్ర సబ్ జూనియర్ అథ్లెటిక్స్ పోటీలకు పెద్దపల్లి పట్టణానికి చెందిన ప్రభుత్వ బాలుర పాఠశాల, ఎంపీ యుపిఎస్ కు చెందిన విద్యార్థులు వి.వర్షిని వి. కావేరి లు ఎంపికయ్యారు. వీరు ఈనెల నాలుగో తేదీన కరీంనగర్ పట్టణంలోని స్పోర్ట్స్ స్కూల్ క్రీడామైదానంలో జరిగిన జిల్లాస్థాయి ఎంపిక పోటీల్లో షాట్ పుట్ 600 మీటర్ల పరుగు పోటీలో మొదటి రెండు స్థానాల్లో నిలిచి రాష్ట్ర పోటీలకు అర్హత సాధించారు.ఎంపికైన విద్యార్థులను స్థానిక ఎం.ఈ.ఓ పాఠశాల ప్రధానోపాధ్యాయులు సురేంద్ర కుమార్, ప్రైమరీ పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు మంజులత, ఉపాధ్యాయినీ ఉపాధ్యాయులు విద్యార్థులను అభినందించారు. రాష్ట్రస్థాయి పోటీల్లో కూడా మంచి ప్రతిభ కనబరచాలని విద్యార్థులకు సూచించారు.

అనుమతి ఒకటి.. నిర్మాణం మరొకటి

అక్రమ కట్టడాలపై కొరవడిన నిఘా


సిరిసిల్ల పట్టణం

నవతెలంగాణ - సిరిసిల్ల :

గతంలో మున్సిపల్ పరిధిలో ఇండ్ల నిర్మాణం చేసుకోవాలంటే రోజుల తరబడి కార్యాలయం చుట్టూ తిరగాల్సిన పరిస్థితి ఉండేది. ఇలాంటి సమస్యను తొలగించేందుకు అనుమతుల్లో పారదర్శకంగా ఉండాలనే ఉద్దేశంతో ప్రభుత్వం టీఎస్ బీ-పాస్‌ను ప్రవేశపెట్టింది. ఇంటి నిర్మాణం కోసం ఆన్లైన్‌లో దరఖాస్తు చేస్తున్న వివరాలు మున్సిపల్ కార్యాలయానికి చేరుకుంటాయి. మున్సిపల్ రెవెన్యూ, టౌన్ ప్లానింగ్ అధికారులు పరిశీలించి తమకు కేటాయించిన లాగిన్ లో ఫార్వర్డ్ చేస్తారు. దీనికి అవసరమైన ఫీజును ఆన్లైన్లో చెల్లించి ఇళ్ల నిర్మాణం ప్రారంభించుకోవచ్చు. విస్తీర్ణం బట్టి ఎన్ని ఫ్లోర్ల కైనా అనుమతులు ఇవ్వవచ్చు 360 గజాల వరకు ఉంటే జి ప్లస్ టు వరకు అనుమతి ఇవ్వవచ్చు స్థలాన్ని బట్టి ఫ్లోర్లు పెరుగుతుంటాయి. సిరిసిల్లలో అక్రమ నిర్మాణాలు లేవని పురపాలక సంఘం అధికారులు చెబుతున్నారు. కానీ చాలా మందికి అవగాహన లేక ఇండ్ల నిర్మాణదారులు ప్లానర్ల వద్దకు వెళ్లి దరఖాస్తు చేసుకునేందుకు ఒక్కో దానికి దాదాపు పదివేలకు పైగా డబ్బులు చెల్లించి టీఎస్ బీపాస్ ద్వారా దరఖాస్తు చేసుకుంటున్నారు. ఇదే అదనుగా కొంతమంది గుత్తేదారులు ఇంటి నిర్మాణం అనుమతులు తీసుకువచ్చి ఇంటిని నిర్మించి ఇచ్చే బాధ్యతను భుజాన వేసుకుంటూ దండీగా వసూలు చేస్తున్నారు. ఈ క్రమంలో నిబంధనలను కూడా ఉల్లంఘిస్తున్నారు. సిరిసిల్ల మున్సిపల్ పరిధిలో ఈ ఏడాది జనవరి నుంచి ఈ నెల వరకు టీఎస్ బీపాస్ ద్వారా 304ఇండ్ల నిర్మాణాలకు మాత్రమే మున్సిపల్ నుంచి అనుమతులు ఇచ్చినప్పటికీ అక్రమంగా జరిగే నిర్మాణాలే ఎక్కువగా ఉన్నాయి.

పార్కింగ్ స్థలం వదలకుండా...

పట్టణంలో ఎక్కడ సెల్లార్ నిర్మాణాలకు అనుమతులు ఇవ్వలేదని మున్సిపల్ అధికారులు చెబుతున్నారు. కానీ యథేచ్ఛగా వీటిని కడుతున్నారు. పెద్దపెద్ద దుకాణాల సముదాయాలు నిర్మిస్తున్నప్పటికీ ముందు పార్కింగ్‌కు స్థలాన్ని వదలడం లేదు. ఇంటి నిర్మాణం పేరుతో అనుమతి తీసుకుని కమర్షియల్ నిర్మాణాలు చేస్తూ మున్సిపల్ ఆదాయానికి భారీగా గండి కొడుతున్నారు. అక్రమ నిర్మాణాలను అరికట్టేందుకు రెవెన్యూ, మున్సిపల్, నీటిపారుదల, ఆర్‌అండ్‌బీ, పోలీస్, అగ్నిమాపక తదితర శాఖల అధికారులతో టాస్క్ ఫోర్స్ కమిటీ ఏర్పాటు చేసినప్పటికీ ఎక్కడ ఈ కమిటీ కార్యకలాపాలు కనిపించడం లేదు. మున్సిపల్ పరిధిలో అక్రమ నిర్మాణాలను అరికట్టాల్సిన టాస్క్ ఫోర్స్ కమిటీ నామమాత్రం కావడంతో అక్రమ కట్టడాలకు అడ్డు అదుపు లేకుండాపోయింది. కొందరు ప్రజాప్రతినిధులు గుత్తేదారులుగా అవతారం ఎత్తి అంతా తామై అక్రమ నిర్మాణాలకు తెరతీస్తున్నారని ఆరోపణలు ఉన్నాయి. కొన్ని వార్డుల్లో టీఎస్ బీపాస్ ద్వారా అనుమతులు తీసుకున్నప్పటికీ స్థానిక నేతలను ప్రసన్నం చేసుకోనిదే పనులు ముందుకు సాగడం లేదని ఆరోపణలు వినిపిస్తున్నాయి. ఎక్కడ నిబంధనలు పాటించిన దాఖలాలు లేవు. సెట్ బ్యాక్ ఏమోగానీ చాలా వార్డుల్లో ముందుకు వచ్చి మరీ మురుగు కాలువలపై సైతం నిర్మాణాలు చేస్తున్నారు. ఇలాంటి వారికి కొందరు నేతలు వత్తాసు పలుకుతున్నారని ఆరోపణలు ఉన్నాయి. ఇంత జరుగుతున్నా ఇటు మున్సిపల్ అధికారులు అటు టాస్క్ పోర్స్ కమిటీ ఎలాంటి చర్యలు చేపట్టకపోవడంపై పలు సందేహాలు వ్యక్తమవుతున్నాయి

నిబంధనలు ఇవి..

మున్సిపల్ పరిధిలో 75గజాలలోపు స్థలంలో నిర్మాణం చేపడితే కేవలం ఒక రూపాయి చెల్లించి ఆన్లైన్లో దరఖాస్తు చేసుకోవాలి. అధికారులు అదేరోజు పరిశీలించి ఇంటి నిర్మాణానికి మంజూరు చేస్తారు. 75 గజాలపైన 500 చదరపు మీటర్ల స్థలంలో ఇంటి నిర్మాణం చేయాలంటే ఫీజు చెల్లించి ఆన్లైన్లో దరఖాస్తు చేసుకోవాలి. 500 చదరపు మీటర్ల పైన స్థలంలో ఇంటి నిర్మాణానికి సింగిల్ విండో సిస్టం ద్వారా ఆన్లైన్లో లైసెన్సుడు ఇంజనీర్ ద్వారా దరఖాస్తు పెట్టుకోవాలి. వీధుల్లో 20 అడుగుల రోడ్డుకు ముందు ఐదు ఫీట్ల సెట్ బ్యాక్‌తో నిర్మాణం చేయాల్సి ఉంటుంది. ప్రధాన రోడ్డు ఉంటే కనీసం మూడు మీటర్ల సెట్ బ్యాక్‌తో ఇంటి నిర్మాణం చేయాల్సి ఉంటుంది. తగినంత పార్కింగ్ స్థలానికి అవకాశం ఉంటుంది. నూతన మున్సిపల్ చట్టం ప్రకారం వ్యాపార సముదాయాలు, పెద్దపెద్ద నిర్మాణాలు చేపడితే ఉన్న స్థలంలో 25శాతం పార్కింగ్ కోసం స్థలం కేటాయించాల్సి ఉంటుంది.

పెండింగ్ వేతనాల కోసం ఆశా వర్కర్ల ధర్నా


సిరిసిల్ల కలెక్టరేట్ ఎదుట ధర్నా చేస్తున్న ఆశ కార్యకర్తలు

- డిసెంబర్, జనవరి రెండు నెలల పెండింగ్ పారితోషకాలు తక్షణమే చెల్లించాలి
- సమ్మె సందర్భంగా ఆశా వర్కర్లకు గత ప్రభుత్వం ఇచ్చిన హామీలను అమలు చేయాలి
- పారితోషకాలు లేని అదనపు పనులను ఆశాలతో చేయించవద్దు
- సీఐటీయూ జిల్లా కార్యదర్శి కోడం రమణ

నవతెలంగాణ-సిరిసిల్ల : తెలంగాణ ఆశా వర్కర్స్ యూనియన్ సీఐటీయూలో పిలుపులో భాగంగా ఆశాలకు రావాలసిన రెండు నెలల పారితోషికలు వెంటనే అందించాలని అదేవిధంగా గత ప్రభుత్వం ఆశాలకు ఇచ్చిన హామీలను అమలు చేయాలని పారితోషకాలు లేని పనులను ఆశలతో చేయించవద్దని జాబ్ చాట్ ప్రకటించి ప్రమాద బీమా సౌకర్యం కల్పించాలని తదితర డిమాండ్లతో సీఐటీయూ ఆధ్వర్యంలో జిల్లా కలెక్టర్ కార్యాలయం ఎదుట పెద్ద ఎత్తున ధర్నా కార్యక్రమం చేపట్టి సమస్యలపై వినతి పత్రాన్ని అందించారు. ఈ సందర్భంగా సీఐటీయూ జిల్లా కార్యదర్శి కోడం రమణ మాట్లాడుతూ రాష్ట్రంలో ప్రజల ఆరోగ్యాలను కాపాడడం కోసం తమ ఆరోగ్యాలను సైతం లెక్కచేయకుండా ఆశా వర్కర్లు పనిచేస్తూ సేవలందిస్తున్నారన్నారు. ప్రస్తుతం అధికారంలో ఉన్న కాంగ్రెస్ ప్రభుత్వం వెంటనే ఆశా వర్కర్లకు రావలసిన డిసెంబర్, జనవరి 2 నెలల పెండింగ్ పారితోషికాలు తక్షణమే చెల్లించాలని, సమ్మె సందర్భంగా ఆశా వర్కర్లకు గత ప్రభుత్వం ఇచ్చిన హామీలను అమలు చేయాలని ఆశాలతో పారితోషికాలు లేని అభయ హస్తం, మహాలక్ష్మి తదితర అదనపు పనులను ఆశాలతో చేయించవద్దని, నెలకు రూ.18వేల ఫిక్స్ వేతనం నిర్ణయించాలని, పిఎఫ్, ఈఎస్ఐ సౌకర్యాలు ఉద్యోగ భద్రత కల్పించాలని డిమాండ్ చేశారు. టీబి స్ఫూటమ్ డబ్బాలను ఆశాలతో మోయించే పనిని రద్దు చేయాలని, ఆశాలను ప్రసూతి సెలవుల పైన ఉత్తీర్వలు వెంటనే జారీ చేయాలని, రిటైర్మెంట్ బెనిఫిట్స్ రూ.5లక్షలు ఇవ్వాలని, మట్టి ఖర్చులకు రూ.50వేలు చెల్లించాలని, ప్రమాద బీమా సౌకర్యం రూ.10లక్షలు ఇవ్వాలని, రిజిస్టర్స్ ప్రింట్ చేసి ఇవ్వాలని, అధికారుల వేధింపులు, బెదిరింపులు అరికట్టాలన్నారు. ఈ కార్యక్రమంలో సీఐటీయూ జిల్లా అధ్యక్షులు ఎగమంటి ఎల్లారెడ్డి ఆశా వర్కర్స్ యూనియన్ జిల్లా అధ్యక్షురాలు బదవేని మంజుల, కార్యదర్శి గుమ్మడి జయశీల, లత, చంద్రకళ, మమత, లావణ్య , భాగ్యలక్ష్మి , రుచిత , రేణుక సీఐటీయూ నాయకులు ఒగ్గు గణేష్ , గడ్డం రాజశేఖర్ , సందు పట్ల పోచమల్లు పెద్ద ఎత్తున ఆశ వర్కర్లు పాల్గొన్నారు.

ప్రమాదవశాత్తు పెంకుటిల్లు దగ్ధం

అగ్నికి ఆహుతైన సామాగ్రి


మంటలను ఆర్పుతున్న అగ్నిమాపక సిబ్బంది

నవతెలంగాణ - సిరిసిల్ల టౌన్ : ప్రమాదవశాత్తు నిప్పు అంటుకొని సిరిసిల్ల పట్టణం విద్యానగర్‌కు చెందిన మామిడాల రమేష్ ఇల్లు దగ్ధమైంది. ఈ ఘటన శుక్రవారం చోటు చేసుకుంది. స్థానికులు, బాధిత కుటుంబ సభ్యులు తెలిపిన వివరాల ప్రకారం ఉదయం ఇంట్లో దేవుడి దీపారాధన చేసిన తర్వాత పని నిమిత్తం ఇంటికి తాళం వేసి బయటకు వెళ్లారు. కాగా కొద్ది సమయం తర్వాత ప్రమాదవశాత్తు దీపం మంటలు ఇంటిని అంటుకున్నాయి. దీంతోపాటు ఇంట్లో షార్ట్ సర్క్యూట్ జరిగి భారీగా పొగలు వ్యాపించాయి. గమనించిన స్థానికులు ఘటనా స్థలానికి చేరుకొని ఇంటి తలుపులు పగలగొట్టారు. అప్పటికే మంటలు వ్యాపించి ఇంట్లోని సామాగ్రి, ఎలక్ట్రానిక్స్ వస్తువులు, వంట సామాగ్రి పూర్తిగా అగ్నికి అహుతి అయ్యాయి. స్థానికులు వెంటనే అగ్ని మపాక సిబ్బందికి సమాచారం అందించగా అక్కడికి చేరుకున్న సిబ్బంది మంటలను అదుపులోకి తీసుకొచ్చారు. విషయం తెలుసుకున్న కుటుంబ సభ్యులు ఇంటికి చేరుకొగా, కళ్ళ ముందే కాలిపోతున్న ఇంటిని చూస్తూ కన్నీటి పర్యాంతమయ్యారు. బాధిత కుటుంబాన్ని ప్రభుత్వం ఆదుకోవాలని కాలనీ వాసులు కోరారు. కాలనీకి చెందిన యువకులు అస్లాం, గౌస్, రఫీ, ఆఫ్సాన్, మంటలను ఆర్పేందుకు అగ్నిమాపక సిబ్బందికి సహాయం అందించి మానవత్వాన్ని చాటుకున్నారు.

జాతర సందడి

- ఘనంగా పార్వతి పరమేశ్వరుల కళ్యాణం
- మానేరు తీరంలో పోటెత్తిన భక్తులు


గంగమ్మ తల్లిని దర్శించుకుంటున్న న్యాలకొండ అరుణ, బోయినపల్లి వినోద్ కుమార్

నవతెలంగాణ - సిరిసిల్ల టౌన్ : సిరిసిల్ల మానేరు తీరం శుక్రవారం సందడిగా మారింది. మాఘ అమావాస్య సందర్భంగా సిరిసిల్లలోని మాండవ్య నదీ తీరంలో మూడు చోట్ల జాతర శోభ సంతరించుకుంది. జిల్లా కేంద్రంలో మానేరు వాగులో గంగభవానీ జాతర, మడేలేశ్వర స్వామి జాతర, రామప్ప రామలింగేశ్వరస్వామి జాతరలు ఘనంగా జరిగాయి. సిరిసిల్ల చుట్టుపక్కల గ్రామాల నుండి సందర్శకులు అధిక సంఖ్యలో తరలివచ్చారు. పార్వతీ పరమేశ్వరుల కల్యాణ మహెూత్సవంలో పాల్గొన్నారు. మహిళలు అమ్మవారికి ఒడి బియ్యం సమర్పించి మొక్కులు అప్పజెప్పారు. ఏటు చూసినా భక్త జనులతో మానేరు తీరం కిటకిటలాడింది. గంగమ్మ, మడలేశ్వర, రామప్ప స్వామిని జిల్లా పరిషత్ చైర్ పర్సన్ న్యాలకొండ అరుణ, రాష్ట్ర ప్రణాళిక సంఘం మాజీ ఉపాధ్యక్షుడు బోయినపల్లి వినోద్ కుమార్, కాంగ్రెస్ నియోజకవర్గ ఇన్‌చార్జి కేకే మహేందర్ రెడ్డి, మున్సిపల్ చైర్ పర్సన్ జిందం కళ, రజక సంఘం రాష్ట్ర అధ్యక్షులు అక్కరాజు శ్రీనివాస్, కౌన్సిలర్లు, ప్రజా ప్రతినిధులు పాల్గొన్నారు. అదేవిధంగా స్థానిక పోలీస్ స్టేషన్ సమీపంలో ఏర్పాటు చేసిన తెలంగాణ వీరనారి చాకలి ఐలమ్మ విగ్రహాన్ని మున్సిపల్ చైర్ పర్సన్ జిందం కళ ఆవిష్కరించారు. కార్యక్రమంలో రజక సంఘం నాయకులు పాల్గొన్నారు.

సోషల్ మీడియాలో తప్పుడు పోస్టులు వద్దు..

జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్


మాట్లాడుతున్న ఎస్పీ అఖిల్ మహాజన్

నవతెలంగాణ - సిరిసిల్ల : ఎక్కడో జరుగుతున్న వాటిని ఇక్కడ జరుగుతున్నట్లు సోషల్ మీడియాలో తప్పుడు సమాచారాన్ని పోస్ట్ చేసే వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని, జిల్లాలో సోషల్ మీడియాలో ప్రచారం అవుతున్న అంశం వేరే రాష్ట్రాలకు చెందిన వారు మన జిల్లాలో గ్రామాలలో, పట్టణాల్లో తిరుగుతూ చిన్న పిల్లలను ఎత్తుకెల్తుతున్నారన్న పోటోలు, వీడియోస్ పోస్టూ చేస్తున్న ప్రచారం నిజం కాదని రాజన్న సిరిసిల్ల జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్ అన్నారు. రాజన్న సిరిసిల్ల జిల్లా పోలీస్ కార్యాలయంలో శుక్రవారం జరిగిన సమావేశంలో ఎస్పీ మాట్లాడుతూ అసత్య ప్రచారాలు నమ్మవద్దని, వేరే ప్రాంతాల్లో జరిగిన ఘటనలకు సంబంధించిన వీడియోస్, పోటోలు జిల్లాలో సోషల్ మీడియాలో పోస్ట్ చేస్తూ ప్రజలను భయాందోళనకు గురి చేయద్దని కోరారు. సోషల్ మీడియాలో గత రెండు రోజులుగా వస్తున్న చిన్న పిల్లల కిడ్నప్ లకు సంబంధించిన సమాచారం కానీ, ఫిర్యాదులు, ఆధారాలు కానీ పోలీస్ వారికి అందలేదని, రోజువారీగా జిల్లా అంతటా నిరంతరం నిఘా ఉంచి గస్తీ నిర్వహిస్తున్నామని తెలిపారు. పట్టణ, గ్రామీణ ప్రాంతాల్లో బ్లూ కోల్ట్ వాహనాలు పెట్రోలింగ్ నిరహిస్తున్నాయని, జిల్లాలోకి ప్రవేశించే అన్ని రహదారులలో, పట్టణాలలో సీసీ కెమెరాల నిఘా ఉందన్నారు. సోషల్ మీడియాలో వస్తున్న పుకార్లు నిజం కాదని వాటిని ఎవ్వరు నమ్మొద్దు, ఇలాంటివి సంఘటనలు జరిగిన, సమాచారం ఉన్న సంబంధిత పోలీస్ అధికారులకు లేదా డయల్ 100 కు కాల్ చేసి సమచారం అందిస్తే పోలీసులు వాస్తవాలను విచారించి తగు చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు.

మండల ప్రజలు జాగ్రత్తగా ఉండండి

ఎల్లారెడ్డిపేట ఎస్ఐ రమాకాంత్


మాట్లాడుతున్న ఎస్ఐ రమాకాంత్

నవతెలంగాణ - ఎల్లారెడ్డిపేట : మండలంలో గత కొన్ని రోజుల నుంచి దొంగతనాలు జరుగుతున్నాయని ప్రజలు అప్రమత్తంగా ఉండాలని ఎస్ఐ రమాకాంత్ మండల ప్రజలను కోరారు. సిరిసిల్ల జిల్లాలో పలు ప్రాంతాలలో వరుసగా దొంగతనాలు జరుతున్నందున పగలు, రాత్రి సమయంలో గ్రామాలలో, చుట్టు ప్రక్కల ప్రాంతాలలో ఎవరైనా వ్యక్తులు అనుమానాస్పదంగా కనిపించిన, తిరిగిన వెంటనే పోలీసులకు సమాచారం అందించాలన్నారు. ఎట్టి పరిస్థితిలో ఇంటికి తాళం వేసి వెళ్లే సమయంలో మీ సంబంధిత గ్రామ పోలీస్ అధికారికి సమాచారం అందించాలన్నారు. ఇంట్లో విలువైన వస్తువులు ఉంచవద్దని ఎస్ఐ రమాకాంత్ తెలిపారు.

మండల ఫోటోగ్రాఫర్ల ఆర్థిక సహాయం


మండల ఫోటోగ్రాఫర్స్

నవతెలంగాణ - ముస్తాబాద్ : మండల కేంద్రంలో పది రోజుల కిందట కొమ్మెట శ్రీకాంత్‌కు చెందిన క్రేజీ ఫోటో స్టూడియోలో షర్ట్ సర్క్యూట్ ఏర్పడి సుమారు రూ.4లక్షల విలువ చేసే కంప్యూటర్, ఫోటో కెమెరా, ఫర్నీచర్ పూర్తిగా దగ్ధమైంది. ఇతర మండలాల ఫోటోగ్రాఫర్స్, వీడియోగ్రాఫర్స్ అంతా కలిసి శ్రీకాంత్‌కు శుక్రవారం రూ.30వేల ఆర్థిక సహాయం అందజేశారు. ఈ కార్యక్రమంలో దుబ్బాక రాజు, బండారి శ్రీకాంత్, బట్టు జీవన్, కసోడి రమేష్, ఈరవేని సత్యనారాయణ, ఎర్రోళ్ల నరేష్, పల్లె వెంకట్, రంజాన్ నరేష్, నక్క ప్రశాంత్ పాల్గొన్నారు.

మాఘమాస జాతర ఉత్సవాలు..



నవతెలంగాణ - ముస్తాబాద్ : మండలంలోని మొర్రాయిపల్లె బుగ్గ రాజేశ్వర స్వామి దేవాలయంలో, పోతుగల్ రామాలయంలో, గూడెం లక్ష్మీ నరసింహస్వామి దేవాలయంలో ముస్తాబాద్ స్వయంభు వెంకటేశ్వర ఆలయంలో, చీకోడు లక్ష్మీ నరసింహ స్వామి దేవాలయంలో రామ లక్ష్మణ పల్లె సీతారామచంద్రస్వామి ఆలయంలోతో మాఘమాస జాతర ఉత్సవాలు ఘనంగా జరిగాయి. ముస్తాబాద్‌లోని స్వయంభు వెంకటేశ్వర ఆలయం చికోడులోని లక్ష్మీనరసింహ దేవాలయం చుట్టూ ఎడ్లబండ్లు ట్రాక్టర్లు తిరిగాయి.

ఎస్సీ, ఎస్టీ కేసును విచారణ


విచారణ చేస్తున్న డీఎస్పీ ఉదయ్‌రెడ్డి

నవతెలంగాణ - ఎల్లారెడ్డిపేట : మండల కేంద్రంలో ఇటీవల దళిత సామాజిక వర్గానికి చెందిన దాసరి కృష్ణంరాజు అనే వ్యక్తి కేసీఆర్ కాలనీ సమీపంలో టీ కొట్టు పెట్టుకొని బతుకుతుండగా కొందరు టీ కొట్టు పెట్టుకున్న స్థలం వారిదేనని గ్రామానికి చెందిన కొందరు వ్యక్తులు కృష్ణంరాజుతో గొడవపడి కులం పేరుతో దూషించారని బాధితుడు ఫిర్యాదు చేయగా గురువారం కేసు నమోదు కాగా శుక్రవారం సిరిసిల్ల డిఎస్పీ ఉదయ్‌రెడ్డి ఘటనా స్థలానికి వచ్చి విచారణ చేపట్టారు. డీఎస్పీ ఘటనా స్థలంలో, పరిసర ప్రాంతాలను పరిశీలించారు. కృష్ణం రాజును జరిగిన ఘటనపై వివరణ అడిగి తెలుసుకున్నారు. అదేవిధంగా స్థానికులతో కొన్ని వివరాలు సేకరించారు. నిజ నిర్ధారణ చేసిన తర్వాత చర్యలు తీసుకుంటామని డీఎస్పీ ఉదయ్‌రెడ్డి తెలిపారు. డీఎస్పీ వెంట ఎల్లారెడ్డిపేట సీఐ శశిధర్‌రెడ్డి, ఎస్ఐ రమాకాంత్‌లు ఉన్నారు.

పీవీకి భారతరత్న అవార్డు పట్ల హర్షం

నవతెలంగాణ - ఎల్లారెడ్డిపేట : మండల కేంద్రంలో బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు దొమ్మాటి నర్సయ్య శుక్రవారం మాట్లాడుతూ మాజీ ప్రధాని పీవీ నరసింహారావుకు భారతరత్న అవార్డు రావడం పట్ల హర్షం వ్యక్తం చేశారు. కాంగ్రెస్ పార్టీలో అంచెలంచెలుగా ఎదిగి భారత ప్రధానిగా ఎనలేని ఆర్థిక సంస్కరణలు తెచ్చిన మహనీయుడు, బహుభాషా కోవిదుడని ఉమ్మడి కరీంనగర్ జిల్లాలోని వంగర గ్రామంలో జన్మించి ప్రధాన మంత్రిగా దేశానికి సేవలు చేయడం అభినందించదగ్గ విషయమన్నారు.

రాష్ట్రస్థాయి సాఫ్ట్ బాల్ పోటీలకు రైజింగ్ సన్ పాఠశాల విద్యార్థుల ఎంపిక



నవతెలంగాణ - పెద్దపల్లి టౌన్ : జనవరి 14న గోదావరిఖని లోని డిగ్రీ, పీజీ కళాశాలలో జిల్లా స్థాయి జూనియర్ సాఫ్ట్ బాల్ పోటీలలో అత్యుత్తమ ప్రతిభ కనబరిచి ఈ నెల 10, 11 వ తేదీలలో హన్మకొండ జిల్లా ధర్మసాగర్ లో జరిగే రాష్ట్రస్థాయి పోటీలకు రైజింగ్ సన్ పాఠశాల విద్యార్థులు అరికిల్ల అర్జున్, ఉమా మహేష్ లు ఎంపికైనట్లు వ్యాయామ ఉపాధ్యాయులు తగురం తిరుపతి తెలిపారు. ఈ సందర్భంగా పాఠశాల కరస్పాండెంట్ సయీద్ అహ్మద్ , ప్రధానోపాధ్యాయులు హకీంఖాన్ విద్యార్థులను అభినందించారు.

8వ వార్డులో స్వచ్ఛ శుక్రవారం



నవతెలంగాణ - పెద్దపల్లి టౌన్ : పెద్దపల్లి పురపాలక సంఘం పరిధిలోని 8వ వార్డులో స్వచ్ఛ శుక్రవారం కార్యక్రమాన్ని వార్డు కౌన్సిలర్ బొంకూరి భాగ్యలక్ష్మి ఆధ్వర్యంలో నిర్వహించారు. వార్డు పరిధిలో ప్రతీ నిత్యం నిర్వహించే పారిశుధ్య కార్యక్రమాలే కాకుండా విద్యానగర్‌లోని 2వ గల్లిలో స్వచ్ఛ శుక్రవారం కార్యక్రమాన్ని నిర్వహించారు.

నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక

ఆశా వర్కర్ల పెండింగ్ వేతనాలు చెల్లించాలి

- సీఐటీయూ జిల్లా సహాయ కార్యదర్శి జిజ్యోతి
- కలెక్టరేట్ ఎదుట ఆశాల ధర్నా



నవతెలంగాణ - పెద్దపల్లి టౌన్ : రెండు నెలలుగా ఆశా వర్కర్లకు పెండింగ్లో ఉన్న వేతనాలు తక్షణమే చెల్లించాలని, ఆశా వర్కర్ల డిమాండ్స్ పరిష్కరించాలని సీఐటీయూ జిల్లా సహాయ కార్యదర్శి జి జ్యోతి అన్నారు. శుక్రవారం పెద్దపల్లి జిల్లా కేంద్రంలో కలెక్టరేట్ ఎదుట ఆశా వర్కర్లు ధర్నా చేసి అదనపు కలెక్టర్ అరుణశ్రీకి వినతి పత్రం అందించారు. అనంతరం జ్యోతి మాట్లాడుతూ అభయ హస్తం, గృహలక్ష్మి తదితర పనుల నుండి ఆశాలను మినహాయించాలని అన్నారు. డెలివరీల టార్గెట్స్ రద్దు చేయాలని, 18 వేల రూపాయలు ఫిక్స్ వేతనం నిర్ణయించాలని, ఉద్యోగ భద్రత కల్పించాలని, జాబు చార్ట్ నిర్ణయించాలని, రిజిస్టర్లు ప్రింట్ చేసి ప్రభుత్వమే సప్లై చేయాలని అన్నారు. ఈ ధర్నా కార్యక్రమంలో సీఐటీయూ నాయకులు సీపెల్లి రవీందర్, సంఘం జిల్లా కార్యదర్శి డి.రజిత, జిల్లా నాయకులు పాల్గొన్నారు.

కాంగ్రెస్‌లోకి పాలకుర్తి మండల సర్పంచ్‌ల ఫోరం అధ్యక్షుడు



కండువా కప్పి ఆహ్వానిస్తున్న ఎమ్మెల్యే

నవతెలంగాణ - గోదావరిఖని: పాలకుర్తి మండల సర్పంచ్‌ల ఫోరం అధ్యక్షుడు, కొత్తపల్లి సర్పంచ్ మల్లెత్తుల శ్రీనివాస్ కాంగ్రెస్‌లో చేరారు. తెలంగాణ రాష్ట్ర ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్‌బాబును ముందుగా ఆయన మర్యాదపూర్వకంగా కలిశారు. అనంతరం పెద్దపల్లి జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు, రామగుండం ఎమ్మెల్యే రాజ్ ఠాకూర్ మక్కాన్ సింగ్ సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు. ఈ సందర్భంగా ఆయనకు పార్టీ కండువా కప్పి ఎమ్మెల్యే మక్కాన్‌సింగ్ రాజ్‌ఠాకూర్ పార్టీలోకి ఆహ్వానించారు.

రాష్ట్ర స్థాయి సబ్ జూనియర్స్ అథ్లెటిక్స్ పోటీలకు సెయింట్ క్లెర్ విద్యార్థులు



అభినందనస్తున్న హెచ్ఎం డొమినిక్

నవతెలంగాణ - గోదావరిఖని: ఈ నెల 10న భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలోని ప్రకాశం స్టేడియంలో జరిగే రాష్ట్ర స్థాయి సబ్ జూనియర్ అథ్లెటిక్స్ పోటీలకు సెయింట్ క్లెర్ పాఠశాల విద్యార్థులు ఎంపికయ్యారు. అండర్ 8 ఇయర్స్‌లో గణేష్ 50 మీటర్ల రన్నింగ్ విభాగంలో, అండర్ 12 ఇయర్స్‌లో డి.అక్షిత 100 మీటర్ల విభాగంలో, అశ్విత్ లాంగ్ జంప్‌లో, అండర్ 14 ఇయర్స్ విభాగంలో నిశ్రిత 400 మీటర్ల విభాగంలో, సాత్విక్ రెడ్డి 100 మీటర్ల విభాగంలో ఎంపికైనట్లు జిల్లా ఆర్గనైజింగ్ సెక్రటరీ గట్టయ్య తెలిపారు. వీరి ఎంపిక పట్ల పాఠశాల హెచ్ఎం ఎ.డొమినిక్ అభినందనలు తెలిపారు.

ఓసీపీ 5లో మల్టీ డిపార్ట్‌మెంట్ సమావేశం



సమావేశంలో మాట్లాడుతున్న జీఎం

నవతెలంగాణ - గోదావరిఖని:

సింగరేణి ఆర్జీ 1 పరిధిలోని జిడికె ఓసిపి 5 ప్రాజెక్ట్‌లో మల్టీ డిపార్ట్‌మెంటల్ సమావేశాన్ని శుక్రవారం నిర్వహించారు. మన సంస్థ, మన గని, మన బాధ్యతలను వివరించడంలో భాగంగా ఈ సమావేశాన్ని చేపట్టారు. ఆర్జీ 1 జీఎం చింతల శ్రీనివాస్ హాజరై సమావేశాన్ని ప్రారంభించారు. సమావేశం కమిటి అధికారులచే అన్ని షిఫ్టుల సూపర్ వైజర్లకు, ఉద్యోగులకు అవగాహనా కల్పించారు. ప్రస్తుతం ఉత్పాదకత వ్యయం కన్నా ఉత్పత్తి వ్యయం ఎక్కువగా ఉన్నందునా యంత్రాలను సరైన సమయం వినియోగించి ఉత్పత్తి శాతం పెంచుకోవాలని సూచించారు. తదనతరం పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా సింగరేణిలోని గనులు వాటి పని తీరు గురించి వివరించారు. ప్రమాద రహిత సింగరేణిగా 'జీరో హార్మ్' సంస్థగా రక్షణా సూత్రాలు పాటించాలని, ఎలక్ట్రికల్ ప్రమాదాలు జరగకుండా ఏవిధమైన జాగ్రత్తలు తీసుకోవాలో తెలిపారు. కార్యక్రమంలో కమిటీ అధికారులు ఎజీఎం పర్సనల్ లక్ష్మీనారాయణ, ఏరియా ఇంజనీర్ రాంమూర్తి, ఎజీఎం ఐఈడి ఆంజనేయులు, డిజీఎం క్వాలిటీ అమరేందర్ రెడ్డి, ప్రాజెక్ట్ అధికారి చంద్రశేఖర్, ప్రాజెక్ట్ ఇంజనీర్లు ఎస్‌వి.రావు, మెనేజర్ రామస్వామి, ఎబిటియుసి పిట్ సెక్రటరీ ప్రభుదాస్, సీనియర్ అకౌంట్స్ ఆఫీసర్ క్రాంతి, ఇంజనీర్ రాజన్న తదితరులున్నారు.

ఓసీపీ 5ని సందర్శించిన ఈడి కోల్‌మూవెహెంట్



సందర్శిస్తున్న ఈడి కోల్‌మూవ్‌మెంట్

నవతెలంగాణ - గోదావరిఖని: సింగరేణి ఆర్జీ 1 పరిధిలోని ఓసిపి 5ని ఎగ్జిక్యూటీవ్ డైరెక్టర్ కోల్ మూవ్‌మెంట్ డాక్టర్ జె.అల్విన్ శుక్రవారం సందర్శించారు. ఈ సందర్భంగా ఓసిపి 5 బొగ్గు ఉత్పత్తి, బొగ్గు రవాణాకు సంబంధించి పలు అంశాల గురించి అధికారులతో చర్చించారు. త్వరిత గతిన కోల్ ట్రాన్స్ పోర్ట్ అయ్యేలా చర్యలను చేపట్టాలని సూచించారు. కార్యక్రమంలో ఆర్జీ 1 జీఎం చింతల శ్రీనివాస్, ప్రాజెక్ట్ అధికారి సత్యనారాయణ, ఏరియా ఇంజనీర్ రాంమూర్తి, ఓసిపి 5 పిఓ కె.చంద్రశేఖర్, డిజిఎం మార్కెటింగ్ సురేందర్ రాజ్ పాల్గొన్నారు.

అధికారులతో ఈడి కోల్‌మూవ్‌మెంట్ సమీక్ష



అధికారులతో సమీక్షిస్తున్న ఈడి కోల్‌మూవ్‌మెంట్

నవతెలంగాణ - గోదావరిఖని: సింగరేణి ఆర్జీ 1 జీఎం కార్యాలయంలో ఇడి కోల్‌మూవ్‌మెంట్ డాక్టర్ జె.అనిల్ ఆర్జీ రీజియన్ జీఎంలు, ఉన్నతాధికారులు విద్యుత్ పరిశ్రమలకు బొగ్గు రవాణాకు సంబంధించి శుక్రవారం సమీక్షించారు. ప్రస్తుత పరిస్థితులలో విద్యుత్ రంగాలలో బొగ్గు కీలక పాత్ర పోషిస్తుందని, సింగరేణి నుండి ఉత్పత్తి అయిన బొగ్గు ఎక్కువ శాతం విద్యుత్ పరిశ్రమలకే సరఫరా చేస్తున్నామని, అయినప్పటికి కూడా విద్యుత్ పరిశ్రమల అభ్యర్థన మేరకు సింగరేణి సంస్థ నుండి సాధ్యమైనంత బొగ్గు ఉత్పత్తి చేయాలని సూచించారు. కార్యక్రమంలో ఆర్జీ 1 జీఎం చింతల శ్రీనివాస్, ఆర్జీ 2 జీఎం ఎల్‌వి.సూర్యనారాయన, ఏరియా ఇంజనీర్ రాంమూర్తి, ఓసిపి 5 పిఓ కె.చంద్రశేఖర్, ఇతర అధికారులున్నారు.

సిజేరియన్ ఆపరేషన్లు తగ్గించేందుకు ప్రణాళికాబద్ధంగా చర్యలు

జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్



నవతెలంగాణ - పెద్దపల్లి టౌన్ : జిల్లాలో సిజేరియన్ ఆపరేషన్లు తగ్గించేందుకు ప్రణాళికాబద్ధంగా చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ వైద్యులను కోరారు. శుక్రవారం జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ సమీకృత జిల్లా కలెక్టరేట్ లో సిజేరియన్ ఆపరేషన్ల నియంత్రణకు తీసుకోవాల్సిన చర్యలపై జిల్లాలోని ప్రభుత్వ, ప్రైవేట్ గైనకాలజిస్ట్, వైద్య అధికారులతో సమీక్షించారు. ప్రైవేట్ ఆస్పత్రుల్లో సిజేరియన్ ఆపరేషన్లు అధికంగా జరుగుతున్నాయని, దీనికి గల కారణాలు, దీనిని నివారించేందుకు తీసుకోవాల్సిన చర్యలపై కలెక్టర్ డాక్టర్లతో చర్చించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ మాట్లాడుతూ గతంలో అధికంగా సాధారణ ప్రసవాలు జరిగేవని, ప్రస్తుత కాలంలో అత్యధికంగా సిజేరియన్ ఆపరేషన్లు జరుగుతున్నాయని, వీటి వల్ల తల్లి, బిడ్డ ఇద్దరు నష్టపోతున్నారని, వీటిని నివారించేందుకు ప్రభుత్వ, ప్రైవేటు వైద్యులు, వైద్య శాఖ అధికారులు సమన్వయంతో ప్రణాళిక బద్ధంగా కృషి చేయాల్సిన అవసరం ఉందన్నారు. జిల్లాలో సాధారణ ప్రసవాలు, సిజేరియన్ ఆపరేషన్లకు గల వ్యత్యాసాలను వివరిస్తూ రెగ్యులర్ గా అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని, వీటికి ప్రముఖ గైనకాలజిస్టులు ముఖ్య అతిథులుగా హాజరై మహిళలకు అవగాహన కల్పించాలని కలెక్టర్ తెలిపారు. సిజేరియన్ ఆపరేషన్లు తగ్గించేందుకు మన జిల్లాలో స్వల్పకాలిక, దీర్ఘకాలిక వ్యూహాలతో మనం ముందుకు వెళ్లాలని, ప్రభుత్వ ప్రైవేటు వైద్యులు, ఇతర సిబ్బంది ఒకే తాటిపై ఉండాలని, ఎట్టి పరిస్థితుల్లోనూ అనవసరపు సిజేరియన్ ఆపరేషన్లు ఇకపై చేయవద్దని, అనవసరపు ఒత్తిడులకు లోను కావద్దని కలెక్టర్ సూచించారు. జిల్లాలో ఇకపై ముహూర్తపు ఆపరేషన్లు, గర్భిణీ స్త్రీ తల్లిదండ్రులు, భర్త ఒత్తిడితో చేసే సిజేరియన్ ఆపరేషన్లు నియంత్రించాలని, రోగి పరిస్థితికి అనుగుణంగా మాత్రమే ఆపరేషన్లు చేయాలని కలెక్టర్ అన్నారు. జిల్లాలో ఆడపిల్లలకు చిన్నతనం నుంచి పోషక లోపం నివారణకు పటిష్ట చర్యలు చేపడుతున్నామని, జిల్లాలోని ప్రభుత్వ పాఠశాలలో పౌష్టికాహారం అందించుటకు చర్యలు తీసుకుంటున్నా మని, విద్యార్థులందరూ శారీరకంగా దృఢంగా తయారయ్యేందుకు అవసరమైన చర్యలు తీసుకుంటున్నామని, అనీమియా నివారణకు కట్టుదిట్టమైన చర్యలు చేపట్టామని అన్నారు. ఈ సమావేశంలో జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ కె.ప్రమోద్ కుమార్, జిల్లా ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ రమాకాంత్, ప్రభుత్వ ప్రైవేట్ గైనకాలజిస్ట్ లు, డిప్యూటీ డెమో వెంకటేశ్వర్లు, తదితరులు పాల్గొన్నారు.

యువతకు పోటీ పరీక్షల మెటీరియల్‌ను అందుబాటులో ఉంచాలి

అదనపు కలెక్టర్ జె.అరుణశ్రీ



నవతెలంగాణ - పెద్దపల్లి టౌన్ : జిల్లాలోని గ్రంథాలయాల్లో యువతకు ఉపయోగపడే విధంగా పోటీ పరీక్షల మెటీరియల్‌ను అందుబాటులో ఉంచాలని అదనపు కలెక్టర్ జె.అరుణశ్రీ ఆదేశించారు. శుక్రవారం సమీకృత జిల్లా కలెక్టరేట్‌లోని తన చాంబర్లో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ జె.అరుణశ్రీ అధ్యక్షతన జిల్లా గ్రంథాలయ సంస్థ సర్వ సభ్య సమావేశం (బడ్జెట్ 2024-25) నిర్వహించారు. ఈ సందర్భంగా సమావేశంలో జిల్లా గ్రంథాలయ సంస్థకు సంబంధించిన 2023-24 అంచనాలు, పద్దుల వారీగా అయిన నిఖర ఖర్చులు, 2024-25 సంవత్సరానికిగాను పద్దుల వారీగా అంచనా వేసిన ఆదాయ వ్యయాలను సభ్యులతో చర్చించారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ జే.అరుణశ్రీ గ్రామ పంచాయతీల నుండి జిల్లా గ్రంథాలయ సంస్థకు చెల్లించవలసిన సెస్సు వివరాలను అడిగి తెలుసుకొని బకాయి ఉన్న గ్రంథాలయ సెస్సును వెంటనే చెల్లించేందుకు జిల్లాలోని అన్ని గ్రామ పంచాయతీలకు ఆదేశాలు జారీ చేయాలని జిల్లా పంచాయితీ అధికారిని ఆదేశించారు. మున్సిపాల్టీ కమిషనర్లకు లేఖలు రాస్తూ గ్రంథాలయ సెస్సు బకాయిల వివరాలు తెప్పించుకొని జమ చేసేలా చర్యలు తీసుకోవాలని జిల్లా గ్రంథాలయ సంస్థ కార్యదర్శిని ఆదేశించారు. జిల్లాలోని అన్ని గ్రంథాలయాలలో పాఠకులకు కావలసిన పోటీ పరీక్షల పుస్తకాలను కొనుగోలు చేసి అందుబాటులో ఉంచాలని, జిల్లాలోని గ్రామ పంచాయతీలలో పబ్లిక్ రీడింగ్ రూములను ఏర్పాటు చేయుటకు వసతి ఏర్పాటు నిమిత్తము గ్రామ పంచాయతీ వారు సిద్ధంగా ఉంటే, వారి గ్రామాలలో పబ్లిక్ రీడింగ్ రూములు ఏర్పాటుకు జిల్లా గ్రంథాలయ సంస్థ తరుపున మంజూరి ఇవ్వాలని తెలిపారు.జిల్లాలో డి.ఎం.ఎఫ్.టి. నిధుల క్రింద మంజూరు అయిన శ్రీ రాంపూర్ , ఓదెల, పెద్దపల్లి గ్రంథాలయాల పనులు చేపట్టుటకు పంచాయితీ రాజ్ ఇంజనీరింగ్ అధికారులతో చర్చించి వెంటనే పనులు ప్రారంభించేలా చర్యలు తీసుకోవాలన్నారు. జిల్లాలో ఇప్పటికే మంజూరు చేయబడిన పబ్లిక్ రీడింగ్ రూములను వెంటనే ప్రారంభించాలని, జిల్లాలోని అన్ని శాఖా గ్రంథాలయాలలో కంప్యూటర్లను ఏర్పాటు చేసి ఇంటర్ నెట్ సౌకర్యం కల్పించాలని జిల్లా గ్రంథాలయ సంస్థ కార్యదర్శిని ఆదేశించారు. ఈ సర్వ సభ్య సమావేశంలో జిల్లా గ్రంథాలయ సంస్థ మెంబర్ కన్వీనర్, కార్యదర్శి ఎ.వి.యన్.రాజు, సభ్యులు జిల్లా పంచాయితీ అధికారి చంద్రమౌళి, జిల్లా విద్యాశాఖాధికారి డి.మాధవి, జిల్లా పౌర సంబంధాల శాఖాధికారి యం.డి. అయూబ్ ఖాన్, వయోజన విద్య ఉప సంచాలకులు తరుపున వారి ప్రతినిధి, జిల్లా గ్రంథాలయ సిబ్బంది పాల్గొన్నారు.

రామగిరి ఎంపీడీవో సస్పెన్షన్

ప్రోటోకాల్ నిబంధనలు ఉల్లంఘన కారణం



ఎంపీడీవో ఇనుముల రమేష్

నవతెలంగాణ - రామగిరి : ప్రోటోకాల్ నిబంధనలు విస్మరించి విధుల పట్ల నిర్లక్ష్యంగా వ్యవహరించిన రామగిరి ఎంపిడీఓ ఐ.రమేష్ ను సస్పెండ్ చేస్తూ జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ ఉత్తర్వులు జారీ చేశారు. కమాన్ పూర్ ఎంపిపి కార్యాలయానికి చెందిన ఎంపిడీఓ ఐ రమేష్ డిప్యూటేషన్ పై రామగిరి ఎంపిపీ కార్యాలయంలో విధులు నిర్వహిస్తూ, ప్రభుత్వ కార్యక్రమాలలో పాటించాల్సిన ప్రోటోకాల్ పట్ల నిర్లక్ష్యంగా వ్యవహరించడం గమనించినట్టు కలెక్టర్ తెలిపారు. ఎంపిడీఓ ఐ రమేష్ తన కార్యాలయ విధుల పట్ల సైతం గౌరవపూర్వకంగా వ్యవహరించడం లేదని గమనించి, అనేక మార్లు ఉన్నతాధికారులు హెచ్చరికలు జారీ చేసినప్పటికీ జనవరి 31న జరిగిన కార్యక్రమంలో సైతం శిలాఫలకంలో ప్రోటోకాల్ పాటించడంలో నిర్లక్ష్యంగా వ్యవహరిస్తూ పాత తేదీతో ఉన్న శిలాఫలకం పెట్టి బాధ్యత రహితంగా ఉన్న కారణంగా షోకాజ్ నోటీసులు జారీ చేసిన తర్వాత సదరు ఎంపిడిఓను సస్పెండ్ చేస్తూ కలెక్టర్ ఉత్తర్వులు జారీ చేశారు. ఎంపిడిఓపై ఉన్న క్రమశిక్షణ ప్రొసీడింగ్స్ ముగిసే వరకు సస్పెన్షన్ కొనసాగుతుందని, సస్పెన్షన్ కాలంలో సదరు ఉద్యోగి తన అనుమతి లేకుండా హెడ్ క్వార్టర్ వదిలి వెళ్ళవద్దని కలెక్టర్ ఆ ఉత్తర్వుల్లో పేర్కొన్నారు.

కార్మికులకు సమ్మె చేసే హక్కు లేకుండా బీజేపీ కుట్ర

ఏఐటీయూసి అధ్యక్షుడు సీతారామయ్య



కార్యక్రమంలో మాట్లాడుతున్న ఏఐటీయూసి అధ్యక్షుడు సీతారామయ్య

నవతెలంగాణ - యైటింక్లయిన్ కాలనీ : భవిష్యత్లో సింగరేణిలో కార్మికులు సమ్మె చేసే హక్కు కూడా లేకుండా ఈ బీజేపీ ప్రభుత్వం కుట్ర చేస్తోందని ఏఐటీయూసి అధ్యక్షుడు వాసిరెడ్డి సీతారామయ్య డిమాండ్ చేసారు. శుక్రవారం 8వ కాలనీలోని ప్రెస్ క్లబ్‌లో ఏఐటీయూసి నాయకులు మీడియా సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సమావేశంలో ఆయన మాట్లాడుతూ కేంద్రంలోని మోడీ ప్రభుత్వం కార్మిక వ్యతిరేక విధానాలకు పాల్పడుతోందని 44 కార్మిక చట్టాలను 4కోడ్లుగా విభజించి కార్మికులకు తీవ్రమైన అన్యాయం చేస్తోందన్నారు. రానున్న రోజుల్లో ప్రభుత్వ రంగ సంస్థలు బతికే పరిస్థితే లేదన్నారు. ఈ నెల 16న దేశ వ్యాప్త కార్మిక సమ్మె, గ్రామీణ బంద్‌ను విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో యూనియన్ ప్రధాన కార్యదర్శి రాజ్ కుమార్, కేంద్ర ఉపాధ్యక్షులు ఎల్ ప్రకాష్,ఉప ప్రధాన కార్యదర్శి వై వి రావ్,ఆర్గనైజింగ్ సెక్రెటరీలు కె. రాజారత్నం, ఆర్జీ.2 బ్రాంచ్ కార్యదర్శి జిగురు రవిందర్,కాంట్రాక్ట్ కార్మిక సంఘం రాష్ట్ర అధ్యక్షులు బుర్ర తిరుపతి,నాయకులు.అన్నారావు, డీటీ రావు, రమేష్, సంపత్, మల్లేష్, సార శ్రీనివాస్, అనిల్ కుమార్, సంపత్ రెడ్డి పాల్గొన్నారు.

దేశ వ్యాప్త సమ్మెను కార్మిక వర్గం విజయవంతం చేయాలి



మాట్లాడుతున్న కార్మిక సంఘాల నాయకులు

నవతెలంగాణ - గోదావరిఖని : కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం అవలంబిస్తున్న కార్మిక, ప్రజా, రైతు వ్యతిరేక విధానాలకు నిరసనగా దేశవ్యాప్తంగా ఫిబ్రవరి 16, 2024 న జరగబోయే సమ్మెను కార్మిక వర్గం విజయవంతం చేయాలని కార్మిక సంఘాల రాష్ట్ర నాయకులు పిలుపునిచ్చారు. ఎన్టిపిసి ప్లాంట్ గేట్ 2 వద్ద జేఏసీ కార్మిక సంఘాల ఆధ్వర్యంలో శుక్రవారం గేట్ మీటింగ్ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సిఐటియు ఎ.ముత్యంరావు, నాంసాని శంకర్, గిట్ల లక్ష్మారెడ్డి, ఐఎఫ్టియు ఈ.నరేష్, చిలుక శంకర్, బిఆర్‌టియు ఈ.భూమయ్య, చింతల సత్యం, హెచ్ఎంఎస్ సిహెచ్.ఉపేందర్, ఐఎఫ్టియు విశ్వనాథ్, తోకల రమేష్, నాగభూషణం, టిఎన్టియుసి ఏ.శ్రీనివాస్, గోదావరి యూనియన్ ఆర్.రాజ మల్లయ్య, ఏఐటియుసి సునీల్, ఆర్.లక్ష్మణ్, ఐఎన్టియుసి జమీల్, కార్మికులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

ఆయిల్ సెక్టార్ కార్మికులు సమ్మెలో పాల్గొనాలి

కేంద్రంలోని మోడీ ప్రభుత్వం అనుసరిస్తున్న కార్మిక, ప్రజా, రైతు వ్యతిరేక విధానాలను వ్యతిరేకిస్తూ ఫిబ్రవరి 16న జరిగే దేశ వ్యాప్త సమ్మెలో ఆయిల్ సెక్టార్ కాంటాక్ట్ కార్మికులు, ట్రాన్స్పోర్ట్ కార్మికులు, అన్ని విభాగాల కార్మికులు పాల్గొని విజయవంతం చేయాలని కుందనపల్లి యుఓసి ట్రాన్స్పోర్ట్ కార్మికులకు కరపత్రాలను పంపిణీ చేశారు. కార్యక్రమంలో సీఐటీయూ జిల్లా కోశాధికారి ఎం.రామాచారి, ఉపాధ్యక్షులు ఎస్.బిక్షపతి పాల్గొన్నారు.

ఘనంగా పీఆర్‌టీయూ ఆవిర్భావ దినోత్సవం



నవతెలంగాణ - పెద్దపల్లి టౌన్ : పిఆర్‌టియు సంఘం 54వ ఆవిర్భావ దినం సందర్భంగా శుక్రవారం జిల్లా కేంద్రంలోని మండల వనరుల కేంద్రం ఆవరణలో పిఆర్.టి.యు పతాకాన్ని ఆవిష్కరించారు. అనంతరం సంఘ పటిష్టతకు, అభివద్ధికి ఆవిర్భావం నుండి పాటుపడిన సీనియర్ నాయకులు దండ నర్సింహా రెడ్డి, మోత్కూరి నారాయణ, రామస్వామి, కిషన్ రావు, తన కుమారుణ్ణి ఐ.ఏ.ఎస్ అధికారిగా తీర్చిదిద్దిన ఆవుల లక్ష్మయ్య, ఇటీవల తెలుగులో డాక్టరేట్ సాధించిన డి.లక్ష్మణ్ కుమార్ లను ఘనంగా సన్మానించారు.ఈ సందర్భంగా జిల్లా అధ్యక్షులు కర్రు సురేష్ సురేష్ మాట్లాడుతూ గత 53 సంవత్సరాలుగా సుస్థిరంగా అభివద్ధి చెందుతూ రాష్ట్ర వ్యాప్తంగా సుమారు 85వేల సభ్యత్వం కలిగి రాష్ట్రంలోనే పెద్ద సంఘంగా చరిత్ర సష్టించిందని అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి గండు కృష్ణమూర్తి, రాష్ట్ర నాయకులు పాల్గొన్నారు.

ఫిబ్రవరి 12న సదరం స్లాట్ బుకింగ్

నవతెలంగాణ - పెద్దపల్లి టౌన్ : దివ్యాంగుల వైద్య నిర్ధారణ పరీక్షల కోసం ఫిబ్రవరి 12న సోమవారం ఉదయం 11-35 గంటల నుండి మీ- సేవా కేంద్రాల్లో స్లాట్ బుక్ చేసుకోవాలని జిల్లా గ్రామీణాభివృద్ధి అధికారి వి. శ్రీధర్ శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. క్రొత్తగా సదరం సర్టిఫికేట్ కావాల్సిన వారు, తాత్కాలిక సదరం సర్టిఫికేట్ ఉన్నవారు రెన్యువల్ కొరకు దరఖాస్తులు చేసుకోవాలని, దృష్టి లోపం ఉన్నవారు ఫిబ్రవరి 15, మార్చ్ 14 తేదీలలో నిర్వహించు క్యాంప్ స్లాట్ కొరకు, మానసిక అంగ వైకల్యం, బుద్ధి మాన్యం ఉన్న వారు ఫిబ్రవరి 22, మార్చ్ 21 తేదీల స్లాట్ కొరకు, వినికిడి లోపం గలవారు ఫిబ్రవరి 29, మార్చ్ 28 నాటి స్లాట్ నమోదు కొరకు ఫిబ్రవరి 12న ఉదయం 11-35 గంటల నుండి మీ సేవా కేంద్రాల్లో స్లాట్ నమోదు చేసుకోవాలని, స్లాట్ బుకింగ్ అనంతరం మెడికల్ క్యాంపులకు వచ్చే సందర్భంలో దరఖాస్తుదారు దివ్యాంగుల రసీదుతో పాటు వికలాంగత్వ పరీక్షా కాపీ, ఆధార్ కార్డు జిరాక్స్, పాస్ పోర్ట్ సైజ్ ఫోటో, వ్యక్తిగత మెడికల్ రిపోర్ట్ లను తీసుకొని రావాలని డిఆర్‌డీవో శ్రీధర్ ప్రకటనలో తెలిపారు.

నిర్దేశిత సమయంలో ప్రజాపాలన దరఖాస్తు సవరణలు పూర్తి చేయాలి

పెద్దపల్లి జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్



నవతెలంగాణ - పెద్దపల్లి టౌన్ : నిర్దేశిత సమయంలో ప్రజాపాలన దరఖాస్తు సవరణలు పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ సంబంధిత అధికారులను ఆదేశించారు. శుక్రవారం పెద్దపల్లిలోని 13వ వార్డులో జరుగుతున్న మహాలక్ష్మి పథకం గ్యాస్ సబ్సిడీ లబ్ధిదారుల వివరాల సేకరణ కార్యక్రమాన్ని జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ ముజమ్మిల్‌ఖాన్ మాట్లాడుతూ మహాలక్ష్మి పథకం కింద రూ.500కే గ్యాస్ సిలిండర్లను అర్హులకు అందించేందుకు రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయించిందని, ప్రజా పాలన కార్యక్రమం లో తీసుకున్న దరఖాస్తులలో వివరాలను క్షేత్రస్థాయిలో ధ్రువీకరించాలని కలెక్టర్ తెలిపారు. నిర్దేశించిన సమయంలోగా క్షేత్రస్థాయి ధ్రువీకరణ పూర్తి చేయాలని, ప్రతి ఇంటికి వెళ్లి తప్పనిసరిగా వివరాలను సేకరించాలని, అర్హులందరికీ ప్రభుత్వ పథకం అందే విధంగా చర్యలు తీసుకోవాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు. ఈ పర్యటనలో పెద్దపల్లి మున్సిపల్ కమిషనర్ వేంకటేశ్, 13వ వార్డు కౌన్సిలర్, సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

ఇంటి పన్ను బకాయిలు చెల్లించాలి



బిల్ రిసిప్ట్ అందజేస్తున్న మున్సిపల్ అధికారులు

నవతెలంగాణ - యైటింక్లయిన్ కాలనీ : రామగుండం కార్పొరేషన్ పరిధిలోని 8వ కాలనీలో ఇంటి పన్నులు, నల్లా బిల్లులు, ట్రేడ్ లైసెన్స్ బిల్లులు త్వరిత గతిన చెల్లించాలని రామగుండం ఆర్ఐ శంకర్ రావు 8వ కాలనీ ప్రజలకు విజ్ఞప్తి చేశారు.పన్ను వసూలు శాతం తక్కువగా ఉన్నందున అడిషనల్ కలెక్టర్ సమీక్ష సమావేశం నిర్వహించి వంద శాతం వసూలు చేయాలని ఆదేశించారని మేయర్,కమిషనర్ ఆదేశాల మేరకు శుక్రవారం 8వ కాలనీలోని ఐదు డివిజన్లో ఆర్ ఐ శంకర్రావు ఆధ్వర్యంలో భారీగా పేరుకపోయిన ఇంటి పన్ను బకాయిదారుల వద్దకు వెళ్లి చెల్లించాలని వారిని కోరారు. చెల్లించని పక్షంలో సీజ్ చేస్తామని తెలిపారు.

కాంగ్రెస్ పార్టీ సర్పంచ్‌లకు ఘన సన్మానం



సర్పంచులు సన్మానిస్తున్న కాంగ్రెస్ పార్టీ నాయకులు

నవతెలంగాణ - రామగిరి : రామగిరి మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు రోడ్డ బాపు, మాజీ సర్పంచ్ కాంగ్రెస్ పార్టీ సెంటనరీ కాలనీ టౌన్ ప్రెసిడెంట్ కాటం సత్యం ఆధ్వర్యంలో రామగిరి మండల కాంగ్రెస్ పార్టీ సర్పంచులు, ఉపసర్పంచులు ఐదు సంవత్సరాల పదవీ దిగ్విజయంగా పూర్తి చేసుకున్న సందర్భంగా రామగిరి మండల కేంద్రంలోని శ్రీపాద భవన్ ఐఎన్టీయూసీ ఆఫీస్ లో సన్మానం చేసారు.

మాథ్స్ ఒలింపియాడ్‌కు ఐపీఎస్ విద్యార్థులు ఎంపిక



ఎంపికైన విద్యార్థులతో పాఠశాల డైరెక్టర్

నవతెలంగాణ సుల్తానాబాద్ :

ఇంటర్నేషనల్ మాథ్స్ ఒలింపియాడ్ సెకండ్ లెవెల్ ఎగ్జామ్‌కు సుల్తానా బాద్ ఐపీఎస్ పాఠశాల విద్యార్థులు క్వాలిఫై కావడం అభినందనీయం అని పాఠశాల డైరెక్టర్ మాటేటి సంజీవ్ కుమార్, ప్రిన్సిపల్ కష్ణప్రియ అన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సైన్స్ ఒలంపియాడ్ ఫౌండేషన్ (ఎస్ ఎఫ్ ఓ) ఆధ్వర్యంలో మాథ్స్ ఒలంపియాడ్ ఫస్ట్ లెవెల్ టెస్ట్ నిర్వహించగా ఐపీఎస్ పాఠశాల 19 మంది విద్యార్థులు మ్యాథ్స్ ఒలంపియాడ్ సెకండ్ లెవెల్ ఎగ్జామ్‌కు క్వాలిఫై అయ్యారు. వీరు ఈనెల 11న కరీంనగర్‌లో జరగబోయే ఇంటర్నేషనల్ మ్యాథ్స్ ఒలంపియాడ్ సెకండ్ లెవెల్ ఎగ్జామ్‌లో పాల్గొంటారు.

పీవీకి భారతరత్న ప్రకడించడం పట్ల హర్షం



కొలనూరు లో స్వీట్లు పంపిణీ చేసిన ఉద్యమకారుల ఫోరం జిల్లా అధ్యక్షుడు గుండేటి యాదవ్

నవతెలంగాణ - ఓదెల : ఓదెల మండలంలోని కొలనూరు రైల్వే గేటు సమీపంలో కాంగ్రెస్ నాయకుడు పెద్దపల్లి మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ గుండేటి ఐలయ్య యాదవ్ ఆధ్వర్యంలో స్వీట్ల పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో కర్రలక్ష్మారెడ్డి, పెద్దిరెడ్డిరాజిరెడ్డి, భగవాన్ రెడ్డి, గోపుకుమార్ రెడ్డి, కర్కమోహన్ రెడ్డి, బండారి చంద్రయ్య, జంగం కొమరయ్య లక్కం సారయ్య, దేవుడిరాజరెడ్డి, యాకయ్య, గుండేటి శ్రీకాంత్, గడ్డం బన్నీ తదితరులు పాల్గొన్నారు.

ఓసీపీ-1ని సందర్శించిన డైరెక్టర్



గనిని పరిశీలిస్తున్న డైరెక్టర్ ఆపరేషన్స్ అండ్ పా

నవతెలంగాణ - యైటింక్లయిన్ కాలనీ : సింగరేణి రామగుండం-3 ఏరియాలోని ఓసీపీ-1 ఉపరితల గనిని డైరెక్టర్(ఆపరేషన్స్ అండ్ పా) ఎన్ .వి .కె .శ్రీనివాస్ శుక్ర వారం సందర్శించారు. గని ఆవరణలో సంబంధిత అధికారులతో సమీక్ష నిర్వహించి ఉత్పత్తి, ఉత్పాదకత, భవిష్యత్తు ప్రణాళికలపై చర్చించారు. అనంతరం ఓసీపీ - 1 ఉపరితల గని క్వారీలోకి వెళ్ళి పనులను పరిశీలించారు. వారితోపాటు సేఫ్టీ జీఎం(కార్పొరేట్) కె. గురవయ్య, ఇన్‌చార్జి ఆర్జీ-3 జీఎం ఎస్.రాధాకృష్ణ, ఏరియా సేఫ్టీ అధికారి సీహెచ్ వెంకటరమణ, ఇన్‌చార్జి మేనేజర్ ఏ.కోటయ్యలతో పాటు ఇతర అధికారులు ఉన్నారు.

పారదర్శకంగా వివరాలు నమోదు చేయాలి



వివరాలు నమోదు ప్రక్రియను పరిశీలించిన ఆర్డీఓ

నవతెలంగాణ - సుల్తానాబాద్ రూరల్ : సుల్తానాబాద్ మండలం ఆల్లిపూర్, రెగడిమద్దికుంట గ్రామాలలో మహాలక్ష్మి పథకంలో భాగంగా 500 లకు వంట గ్యాస్ దరఖాస్తు చేసుకున్న దరఖాస్తుదారుల ఇంటి ఇంటికి తిరిగి గ్యాస్ డీలర్ వివరాలను, గ్యాస్ కనెక్షన్ వివరాలు, కస్టమర్ నెంబర్ ను యాప్ లో నమోదు చేయు పక్రియను పెద్దపల్లి ఆర్డీవో మధుమోహన్ సుల్తానాబాద్ తహసిల్దార్ మధుసూదన్ రెడ్డితో కలిసి పరిశీలించారు. అనంతరం ఆర్డీవో మధుమోహన్ మాట్లాడుతూ ప్రభుత్వ నిబంధనలు ప్రకారం దరఖాస్తుదారుల వివరాలు పారదర్శకంగా యాప్‌లో నమోదు చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో శశికళ తో పాటు పలువురు పాల్గొన్నారు.

నవతెలంగాణ

సమగ్ర తెలుగు దినపత్రిక

5

కరీంనగర్

శనివారం | ఫిబ్రవరి 10, 2024 | www.navatelangana.com

'దళిత బంధు రెండో విడుత డబ్బులు వెంటనే విడుదల చేయాలి'



నవతెలంగాణ - జమ్మికుంట : దళిత బంధు పథకంలో మొదటి విడతగా ఐదు లక్షలు ఇచ్చారని, రెండో విడత రూ. 5లక్షలు ఇవ్వాలని దళిత బంధు రెండో విడత సాధన కమిటీ నాయకులు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. శుక్రవారం ఆ కమిటీ ఆధ్వర్యంలో పట్టణంలోని ఓ ప్రయివేటు ఫంక్షన్ హాల్‌లో హుజురాబాద్ నియోజకవర్గ దళిత కుటుంబాలు సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడి రెండు నెలలైనా దళిత బంధుపై ఎలాంటి ప్రకటన చేయకపోవడంతో ఆందోళన చెందుతున్నామని తెలిపారు. రానున్న మూడు రోజుల్లో దళిత బంధు నిధులపై ప్రభుత్వం స్పష్టమైన సమాచారం ఇవ్వాలన్నారు. లేనిపక్షంలో నియోజకవర్గంలోని దళితులతో శాంతియుత దీక్ష చేయడానికి పూనుకుంటామన్నారు. ధర్నాలు , రాస్తారోకోలు చేస్తూ రానున్న లోక్‌సభ ఎన్నికలను బహిష్కరిస్తామని హెచ్చరించారు. కార్యక్రమంలో నాయకులు కొలుగురి సురేష్, మంద రాజేష్, కొలుగూరి నరేష్, రామంచ రాకేష్, గాజుల శ్రావణ్, మహేందర్, దాసరపు రాజు, తదితరులు పాల్గొన్నారు.

కేంద్ర ప్రభుత్వ నిర్లక్ష్య ధోరణి మానుకోవాలి

సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి మిల్కూరి వాసుదేవరెడ్డి

నవతెలంగాణ - కరీంనగర్

రాష్ట్ర ప్రభుత్వాలపై కేంద్ర బీజేపీ ప్రభుత్వ నిర్లక్ష్య ధోరణి మానుకోవాలని సీపీఐ(ఎం) కరీంనగర్ జిల్లా కార్యదర్శి మిల్కూరి వాసుదేవరెడ్డి అన్నారు. కేరళ రాష్ట్రంలోని సీపీఐ(ఎం) ప్రభుత్వంపై కేంద్రంలో అధికారంలో ఉన్న బీజేపీ నిర్లక్ష్య వైఖరికి నిరసనగా కరీంనగర్ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో తెలంగాణ చౌక్ వద్ద కండ్లకు గంతలు కట్టుకొని శుక్రవారం నిరసన తెలిపారు. ఈ సందర్భంగా సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి మిల్కూరి వాసుదేవరెడ్డి మాట్లాడుతూ.. రాష్ట్ర ప్రభుత్వాలపై కేంద్రంలో ఉన్న బీజేపీ కుట్రపూరితంగా వ్యవహరిస్తుందని, రాష్ట్రాలకు రావలసిన నిధుల కేటాయింపులో పక్షపాత ధోరణి వ్యవహరిస్తుందని అన్నారు. కేరళ రాష్ట్ర ప్రభుత్వంపై గవర్నర్‌ను అడ్డుపెట్టుకొని పెత్తనం చెలాయించాలని చూస్తుందని అన్నారు. రాష్ట్ర హక్కులను హరించే విధంగా వ్యవహరిస్తూ ప్రభుత్వాలను కూల్చాలని కుట్రలు చేస్తుందని మండిపడ్డారు. కేరళ రాష్ట్రంలో అనేక వరదలు వచ్చి కోట్లాది రూపాయల ఆస్తి నష్టం, ప్రాణ నష్టం జరిగినా కేంద్ర ప్రభుత్వం నుంచి ఒక్క రూపాయి కూడా నష్ట పరిహారం ఇవ్వకుండా వివక్షగా వ్యవహరించిందని అన్నారు. దేశంలోనే కరోనాను అరికట్టిన రాష్ట్రంగా పేరొందిన కేరళ రాష్ట్రాన్ని అభినందించాల్సిన కేంద్రం అవాకులు చెవాకులు పేలుస్తూ కేరళ రాష్ట్రాన్ని విస్మరిస్తుందని అన్నారు. కేంద్రంలో అధికారంలో ఉండి అన్ని రాష్ట్రాలను సమానంగా చూడవలసిన బాధ్యత ప్రభుత్వంపై ఉందని, అలా వ్యవహరించకుండా ప్రతిపక్షాలు అధికారంలో ఉన్న రాష్ట్రాలలో సీబీఐ, ఈడీ సంస్థలను వాడుకుంటూ అక్రమంగా కేసులు బనాయిస్తున్నారని, రాష్ట్రాలకు రావాల్సిన వాటాను మంజూరు చేయకుండా నిర్లక్ష్యం వ్యవహరిస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. బీజేపీకి దేశంపై ప్రేమ లేదని కేవలం ఆదానీ, అంబానీలపై మాత్రమే ప్రేమ ఉందని.. అందుకే దేశ సంపదను కార్పొరేట్ శక్తులకు దోచిపెడుతుందని ఆగ్రహం వ్యక్తం చేశారు. ప్రజల కష్టార్జితంతో చెమటోడ్చి కట్టిన పన్నులను ఆదానీ, అంబానీలకు దోచిపెడుతుందని విమర్శించారు. అనంతరం జిల్లా కార్యదర్శివర్గ సభ్యుడు గీట్ల ముకుందరెడ్డి మాట్లాడుతూ.. ప్రభుత్వ రంగ సంస్థలను కారుచౌకగా అమ్ముతూ కార్పొరేట్ శక్తులకు ఊడిగం చేస్తున్నారని, బీజేపీ ప్రభుత్వం మళ్లీ అధికారంలోకి వస్తే ప్రజల స్వాతంత్ర్యపు హక్కును కోల్పోతారని, రానున్న పార్లమెంట్ ఎన్నికలలో బీజేపీని బంగాళాఖాతంలో కలపాలని ప్రజానీకానికి పిలుపునిచ్చారు. కార్యక్రమంలో సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శివర్గ సభ్యుడు గుడికందుల సత్యం, జిల్లా కమిటీ సభ్యుడు నరేష్ పటేల్, నాయకులు జి.తిరుపతి, రాయికంటి శ్రీనివాస్, పున్నం రవి, తిప్పారపు సురేష్, కవంపల్లి అజయ్, రాజ్ కుమార్, కండె రాజు, తదితరులు పాల్గొన్నారు.



నిరసన తెలుపుతున్న నాయకులు

సీబీఎస్ఈ ఎక్స్‌ప్రెషన్ సిరీస్‌లో సెయింట్ జార్జ్-సీబీఎస్ఈ విద్యార్థి ప్రతిభ



నవతెలంగాణ - కొత్తపల్లి : కరీంనగర్‌లోని సెయింట్ జార్జ్ ఇంటర్నేషనల్ పాఠశాల (సీబీఎస్ఈ) 10వ తరగతి విద్యార్థి రక్షిత సెంట్రల్ బోర్డ్ ఆఫ్ సెకండరీ ఎడ్యుకేషన్ ఢిల్లీ నిర్వహించిన సీబీఎస్ఈ ఎక్స్‌ప్రెషన్ సిరీస్‌లో పాల్గొని మెరిట్ సర్టిఫికెట్ సాధించారు. ఈ సందర్భంగా విద్యార్థిని చైర్మెన్ డాక్టర్ పి.ఫాతిమారెడ్డి సర్టిఫికెట్‌తో అభినందించారు. రక్షిత్ పెయింటింగ్ విభాగంలో పాల్గొని ఈకో ఫ్రెండ్లీ ఎన్విరాన్‌మెంట్ అనే విషయంపై సీబీఎస్ఈ ఎక్స్‌ప్రెషన్ సిరీస్‌కి పంపించిందని, ఇందులో భాగంగా జాతీయ స్థాయిలో జరిగే ఈ పోటీలో తనకు మెరిట్ సర్టిఫికెట్ రావడం గర్వించదగ్గ విషయమని తెలిపారు.

పర్యావరణ పరిరక్షణపై సామాజిక కార్యకర్త ప్రచారం

నవతెలంగాణ - హుజురాబాద్ రూరల్

ప్రత్యేక పారిశుధ్య వారోత్సవాలను పురస్కరించుకొని మండలంలోని పెద్దపాపయ్యపల్లి గ్రామంలో సామాజిక కార్యకర్త నలుబాల వేణుగోపాల్ ప్లాస్టిక్ కవర్ల వాడకంతో అనార్థాలు, పరిసరాల పరిశుభ్రత శుక్రవారం ప్రచారం నిర్వహించారు. అలాగే గ్రామంలోని శివాలయంలో ఏకబిల్వం రెండు మొక్కలను గ్రామస్తులతో కలిసి నాటాడు. అనంతరం ఆయన మాట్లాడుతూ ప్లాస్టిక్ కవర్లు, సంచులు వాడటం వల్ల వాతావరణ సమతుల్యత దెబ్బతింటుందని ప్లాస్టిక్ బదులు బట్ట సంచులు, జూటు బ్యాగులు వాడాలని సూచించారు. ప్రతి ఒక్కరు మొక్కలు నాటి సంరక్షించాలన్నారు. కార్యక్రమంలో గ్రామ పెద్దలు నరెడ్ల వెంకటేశ్వర్‌రెడ్డి, గంగుల శ్రీనివాస్‌రెడ్డి, నలుబాల నందయ్య, నలువాల మనోజ్ కుమార్, గుడి రమణారెడ్డి, సుంకేనపల్లి సమ్మయ్య, నరెడ్ల శ్రవణ్ రెడ్డి, ఆలయ పురోహితుడు రాహుల్ ఆచార్య పాల్గొన్నారు.

పీవీకి భారతరత్న ప్రకటించడం పట్ల సంబరాలు



నవతెలంగాణ - హుజురాబాద్

వంగర ముద్దుబిడ్డ, బహుభాషా కోవిదుడు, మాజీ ప్రధాని పీవీ.నరసింహారావుకు భారతరత్న ప్రకటించడం పట్ల హుజురాబాద్ పట్టణంలో పీవీ జిల్లా సాధన సమితి నాయకులు, పీవీ సేవా సంఘం నాయకులు, బీజేపీ నాయకులు వేరువేరుగా సంబరాలు నిర్వహించారు. పీవీ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘన నివాళులు అర్పించి, స్వీట్లు పంపిణీ చేసి టపాకులు పేల్చారు. జిల్లా అధ్యక్షుడు గంగాడి కృష్ణారెడ్డి, జిల్లా అధికార ప్రతినిధి జెల్ల సుధాకర్, మాసాడి ముత్యంరావు, నల్ల సుమన్, సత్యనారాయణరెడ్డి, పల్లెని దేవేందర్‌రావు, సంజీవరెడ్డి పాల్గొన్నారు.

పీవీ జిల్లా సాధన సమితి ఆధ్వర్యంలో

పీవీ జిల్లా సాధన సమితి ఆధ్వర్యంలో ఆయన చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో సాధన సమితి కన్వీనర్ భీమోజు సదానందం, పొడిశెట్టి వెంకటరాజం, వేల్పుల రత్నం, ఆలేటి రవీందర్, ప్రభాకర్, శేఖర్ పాల్గొన్నారు. పీవీకి భారతరత్న ఇవ్వడం పట్ల జేఏసీ చైర్మన్ ఆవునూరు సమ్మయ్య, సమీప బంధువు పీవీ.మదన్‌మోహన్‌రావు, ఇందుర్తి రమేష్, ఇందుర్తి నరేష్, గోపాల్‌రావు, హరిహరరావు, మిడిదొడ్డి ప్రదీప్, తదితరులు హర్షం వ్యక్తం చేశారు.

దళిత మహిళపై దాడి చేసిన దుండగులను శిక్షించాలి

ఆల్ ఇండియా అంబేద్కర్ యువజన సంఘం మండల అధ్యక్షుడు పారునంది జలపతి

నవతెలంగాణ - తిమ్మాపూర్ : కామారెడ్డి జిల్లా మాచారెడ్డి మండలంలోని ఓ గ్రామంలో దళిత మహిళను వివస్త్రను చేసి, కంట్లో కారం కొట్టి నడి బజార్లో అందరు చూస్తుండగానే చెట్టుకు కట్టేసి తీవ్రంగా కొట్టి చిత్రహింసలకు గురిచేసిన దుండగులపై కఠినంగా శిక్షించాలని ఆల్ ఇండియా అంబేద్కర్ యువజన సంఘం మండల అధ్యక్షుడు పారునంది జలపతి డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. సభ్య సమాజం తలదించుకునే విధంగా ఒక దళిత మహిళను వివస్త్ర చేసి దారుణంగా కొట్టిన దుర్మార్గపు చర్యను తీవ్రంగా ఖండిస్తున్నాను అని అన్నారు. సుమోటగా తీసుకొని నిందితులపై ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ కేసు నమోదు చేసి బాధిత మహిళకు అండగా నిలవాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.

దేశవ్యాప్త కార్మిక సమ్మె, గ్రామీణ బంద్ పోస్టర్ విడుదల



నవతెలంగాణ - శంకరపట్నం : ఈ నెల 16న చేపట్టే దేశవ్యాప్త కార్మిక సమ్మె, గ్రామీణ బంద్ పోస్టర్‌ను శుక్రవారం శంకరపట్నం మండలం కేంద్రంలోని వ్యవసాయ మార్కెట్ వద్ద సీఐటీయూ మండల కమిటీ ఆధ్వర్యంలో జిల్లా కార్యదర్శి ఎర్ల రమేష్ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ నెల 16న మండల కేంద్రంలో బస్టాండ్ నుండి అంబేద్కర్ విగ్రహం నుండి తహసీల్దార్ కార్యాలయం వరకు ర్యాలీ నిర్వహించాలని అన్నారు. దేశవ్యాప్త సమ్మెలో సీఐటీయూతో పాటు 97 కార్మిక సంఘాలు, కిసాన్ సంయుక్త మోర్చా, వ్యవసాయ కార్మిక సంఘాలు పాల్గొంటున్నాయని చెప్పారు. దేశవ్యాప్త సమ్మె, గ్రామీణ బంద్‌లో మండల కార్మిక వర్గం, రైతాంగం, వ్యవసాయ కూలీలు పెద్ద ఎత్తున హాజరై విజయవంతం చేయాలని కోరారు. కార్యక్రమంలో సీఐటీయూ మండల కన్వీనర్, హమాలీ సంఘం అధ్యక్షుడు ఎస్‌డి బాబా, గ్రామపంచాయతీ వర్కర్స్ యూనియన్ మండల అధ్యక్షుడు ఎలుకపల్లి సారయ్య, స్వయంకృషి ఆటో డ్రైవర్ యూనియన్ అధ్యక్షుడు వంగ బిక్షపతి, బిల్డింగ్ వర్కర్స్ యూనియన్ నాయకులు రమేష్, చక్రపాణి, స్కూల్ స్వీపర్స్ యూనియన్ నాయకుడు అంజయ్య, గ్రామ పంచాయతి వర్కర్స్ యూనియన్ నాయకులు మహేందర్, జనార్ధన్, కిష్టయ్య, సమ్మయ్య, ఎల్లయ్య, తదితరులు పాల్గొన్నారు.

పరిసరాల పరిశుభ్రతపై అవగాహన కల్పించాలి

కరీంనగర్ జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి

నవతెలంగాణ - చొప్పదండి

గ్రామాల్లో పరిసరాల పరిశుభ్రతపై ప్రజలకు అవగాహన కల్పించాలని కరీంనగర్ జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి సంబంధిత అధికారులను ఆదేశించారు. మండలంలోని రుక్మాపూర్ గ్రామంలో నిర్వహిస్తున్న శుక్రవారం డ్రై డేను కలెక్టర్ పరిశీలించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ గ్రామంలో పచ్చదనం పరిశుభ్రత ప్రజలకు అవగాహన కల్పించాలన్నారు. ఖాళీ స్థలాల్లో పేరుకుపోయిన చెత్తను, పిచ్చి మొక్కలను తొలగించేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. గ్రామంలో శత శాతం ఇంటి పన్ను కలెక్షన్ చేయాలని అన్నారు. సెగ్రిగేషన్ షెడ్ల నిర్వహణ సక్రమంగా ఉండాలని ఆదేశించారు. నర్సరీని పరిశీలించి పలు సూచనలు చేశారు. అనంతరం కొలిమికుంట గ్రామంలో అంగన్వాడీ సెంటర్లను పరిశీలించారు. పిల్లలకు ప్రతిరోజు పౌష్టికాహారాన్ని అందించాలని అన్నారు. చిన్న పిల్లలను ఎప్పుడు వారి చేతులు పట్టుకొని పైకి లేపకూడదు అన్నారు. అలా చేయడం ద్వారా వారి ఎముకలలో ఇబ్బందులు కలుగుతాయని, వారిని జాగ్రత్తగా పైకి లేపాలని టీచర్లకు వివరించారు. పిల్లలతో మాట్లాడుతూ వారికి ఇస్తున్న ఆహార వివరాలను అడిగి తెలుసుకున్నారు. అంగన్వాడీ సెంటర్లలో పిల్లలకు ఆడుకోవడానికి ఇస్తున్న ఆట వస్తువులను స్టాకు వివరాల గురించి అడిగారు. కొలిమికుంట నర్సరీలో మొక్కల సంరక్షణ సక్రమంగా చేయాలని సెక్రటరీని ఆదేశించారు. చొప్పదండి శివారు ప్రాంతంలోని కెనాల్‌లో ఉపాధి హామీ పథకం ద్వారా చేస్తున్న 100రోజుల పనులను క్షుణ్ణంగా పరిశీలించారు. కార్యక్రమంలో జిల్లా పంచాయతీ అధికారి వీరబుచ్చయ్య, డీఆర్‌డీఓ పీడీ శ్రీలత, తహసీల్దార్ నరేందర్, ఎంపీడీఓ స్వరూప, ఎంపీఓ రాజగోపాల్‌రెడ్డి పాల్గొన్నారు.



అంగన్వాడీలో పిల్లలతో మాట్లాడుతున్న కలెక్టర్ పమేలా సత్పతి

భూ కబ్జాదారులపై చర్యలు తీసుకోవాలి

కాంగ్రెస్ మహిళా పట్టణ అధ్యక్షురాలు పూదరి రేణుక



నవతెలంగాణ - జమ్మికుంట : జమ్మికుంట మున్సిపల్ పరిధిలో జరుగుతున్న భూ కబ్జాలపై విచారణ చేపట్టి బాధితులకు న్యాయం చేయాలని మహిళా కాంగ్రెస్ పట్టణ అధ్యక్షురాలు పూదరి రేణుకశివకుమార్ అన్నారు. శుక్రవారం మండల కేంద్రంలో విలేకరుల సమావేశం ఏర్పాటు చేసి ఆమె మాట్లాడారు. గత బీఆర్ఎస్ ప్రభుత్వంలో కొంతమంది నాయకులు వారికి అనుకూలంగా పనిచేసిన అధికారుల అండదండలతో జమ్మికుంట మున్సిపల్ పరిధిలోని సర్వే నెంబర్ 629, 887లో కొన్ని ఎకరాల ప్రభుత్వ భూమిని ఆక్రమించుకొని తమ ఇష్టారాజ్యంగా అమ్ముకోవడమే కాకుండా దొంగతనంగా రిజిస్ట్రేషన్ చేసుకున్నారని ఆరోపించారు. ఎవరైనా దళితులు, బీదవారు ఆ స్థలం మాది అని అడిగితే వారిపై దౌర్జన్యాలకు దిగడం, కేసులు పెట్టడం, ఎదురు తిరిగితే బెదిరించడం లాంటి సంఘటనలు ఉన్నాయన్నారు. సీపీ ఈ విషయాలపై దృష్టి సారించి పేద ప్రజలకు న్యాయం చేయాలని కోరారు. ఈ సర్వే నెంబర్ లపై అధికారులు సర్వేజరిపి నిజాలా నిగ్గు తెలిస్తే సంచలన నిర్ణయాలు బయటకు వస్తాయన్నారు. నాయకుల బెదిరింపులతో బాధితులు పోలీస్ స్టేషన్ రావడానికి ఇబ్బందులు పడుతున్నారని తెలిపారు. అంతేకాకుండా ఆర్టీఐ ద్వారా దరఖాస్తు చేసుకున్న సమాచారం ఇవ్వలేని పరిస్థితిలో అధికారులు ఉన్నారన్నారు. వెంటనే సీపీ ఈ విషయంపై దృష్టి సారించి జమ్మికుంట మున్సిపల్ పరిధిలో జరుగుతున్న భూ ఆక్రమాలపై చర్యలు తీసుకోవాలని కోరారు.

సామాజిక భద్రత చట్టాన్ని రూపొందించాలి

ఆల్ డ్రైవర్స్ యూనియన్ జిల్లా అధ్యక్షుడు పున్నం రవి



నవతెలంగాణ - కొత్తపల్లి : రోడ్డు రవాణా రంగ కార్మికులకు సామాజిక భద్రత చట్టాన్ని రూపొందించాలని, ఈ నెల 16న దేశ వ్యాప్త కార్మిక సమ్మె గ్రామీణ భారత్ బంద్‌ను జయప్రదం చేద్దామని అల్ డ్రైవర్స్ యూనియన్ జిల్లా అధ్యక్షుడు పున్నం రవి అన్నారు. ఈ నెల 16న జరిగే దేశవ్యాప్త కార్మిక సమ్మె గ్రామీణ భారత్ బంద్ జయప్రదం చేయాలని కొత్తపల్లి మండలం చింతకుంట వద్ద కరీంనగర్ జిల్లా రెడీమిక్స్ డ్రైవర్స్ యూనియన్ (సీఐటీయూ) ఆధ్వర్యంలో శుక్రవారం పోస్టర్ ఆవిష్కరణ చేశారు. ఈ సందర్భంగా పున్నం రవి మాట్లాడుతూ.. గతంలో ప్రాణాంతకమైన ప్రమాదానికి ఐపీసీలో సెక్షన్ 304(ఏ) ప్రకారం రెండు సంవత్సరాల వరకు జైలు శిక్ష లేదా జరిమానా లేదా రెండు ఉండేవి కానీ కొత్త చట్టంలో సెక్షన్ 106(1) (2)గా మార్చబడి బీఎన్ఎస్ సెక్షన్ 106 ప్రకారం 5సంవత్సరాల వరకు జైలు శిక్ష, జరిమానా కూడా ఉంటుందని ఆందోళన వ్యక్తం చేశారు. అయితే వైద్యుల నిర్లక్ష్యం వల్ల మనిషి చనిపోతే రెండేళ్ల జైలు శిక్ష జరిమానా సెక్షన్ 106(1) ప్రకారం ఎవరైనా అతి వేగంగా, నిర్లక్ష్యంగా డ్రైవింగ్ చేయడం వల్ల చనిపోయిన, డ్రైవర్లు పోలీసులకు లేదా మెజిస్ట్రేట్ (హిట్ అండ్ రన్) నివేదించకుండా అక్కడి నుంచి తప్పించుకుంటే 10 సంవత్సరాల వరకు జైలు శిక్ష, 7లక్షల జరిమానా ఉంటుందని చట్టంలో పేర్కొంది అన్నారు. సాధారణంగా ప్రభుత్వం కొత్త చట్టం లేదా ప్రస్తుత చట్టానికి సవరణ చేసే ముందు బీజేపీ ప్రభుత్వం సంబంధిత సంస్థలతో చర్చించకుండా ఏకపక్షంగా వ్యవహరించడం అన్యాయం అని విమర్శించారు. కేంద్ర బీజేపీ ప్రభుత్వం మూడు రోజుల కింద రహదారుల వెంట డ్రైవర్లకు విశ్రాంతి గది, మరుగుదొడ్లు ఏర్పాటు చేస్తామని ప్రకటన చేశారు, ఇన్ని రోజులు గుర్తుకురాలేదా అని డ్రైవర్లు ఇప్పుడు ఎందుకు గుర్తుకు వస్తున్నారని ప్రశ్నించారు. ఏప్రిల్‌లో పార్లమెంట్ ఎన్నికల్లో సందర్భం గానీ ఆ ప్రకటనను విడుదల చేశారే తప్ప డ్రైవర్లపై ఎలాంటి ప్రేమ లేదు అని ఆగ్రహం వ్యక్తం చేశారు. డ్రైవర్లకు నష్టం చేసే సెక్షన్ హిట్ అండ్ రన్ సెక్షన్ రద్దు చేయాలని, రవాణా రంగా కార్మికులకు సంక్షేమ బోర్డు ఏర్పాటు చేయాలని, నాలుగు లేబర్ కోడ్స్ రద్దు చేయాలని, ధరల పెరుగుదలను అరికట్టాలని కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో అధ్యక్షుడు పరశురాం, ప్రధాన కార్యదర్శి గడ్డం వెంకటయ్య, ఉపాధ్యక్షుడు రాచకొండ శివరాజు, కోశాధికారి పొన్నాల నాగరాజు, కార్యవర్గ సభ్యులు పిట్టల పోశయ్య, వంకాయ పవన్, వరుకోలు శ్రీనివాసు, చిలుమల రమేష్, మెరుగు శంకర్, ములుగు సత్తయ్య, ఎండీ రుకొద్దిన్ పాల్గొన్నారు.

వాగేశ్వరిలో ఉచిత కంటి వైద్య పరీక్షలు



నవతెలంగాణ - తిమ్మాపూర్ : మండలంలో రామకృష్ణ కాలనీలోని వాగేశ్వరి కాలేజ్ ఆఫ్ ఫార్మసీలో శుక్రవారం ఉచిత కంటి వైద్య పరీక్షల శిబిరాన్ని నిర్వహించారు. కరీంనగర్‌కు చెందిన శరత్ మాక్స్ విజన్ సూపర్ స్పెషాలిటీ ఆస్పత్రి వైద్యులు డాక్టర్ వేదిక సుమారు 100మందికి పరీక్షలు నిర్వహించారు. కళాశాల చైర్మన్ డాక్టర్ గంద్ర శ్రీనివాసరెడ్డి, సంయుక్త కార్యదర్శి డాక్టర్ శ్రీనివాసరెడ్డి, డైరెక్టర్లు ప్రకాష్‌రెడ్డి, వినోద్ కుమార్, ప్రిన్సిపాల్ డాక్టర్ శ్రీనివాసరెడ్డి, డాక్టర్ రామకృష్ణ, కోఆర్డినేటర్ శ్రావణ్ కుమార్, విభాగాధిపతి శ్రవణ్ కుమార్, ఎన్ఎస్ఎస్ కోఆర్డినేటర్ రేఖాఠాకూర్, ఆస్పత్రి కోఆర్డినేటర్ హర్షవర్ధన్ పాల్గొన్నారు.

ప్రధాని చిత్రపటానికి పాలాభిషేకం



నవతెలంగాణ - కరీంనగర్

మాజీ ప్రధానమంత్రి పీవీ.నరసింహారావుకి భారతరత్న పురస్కారం ప్రకటించిన సందర్భంగా కరీంనగర్ పశ్చిమ జోన్, డాక్టర్ బీఆర్ అంబేద్కర్ కూడలిలో బీజేపీ రాష్ట్ర ఎస్సీ మోర్చా అధికార ప్రతినిధి జాడి బాలరెడ్డి ఆధ్వర్యంలో ప్రధానమంత్రి నరేంద్ర మోడీ చిత్రపటానికి పాలాభిషేకం నిర్వహించారు. ఈ సందర్భంగా జాడి బాల రెడ్డి మాట్లాడుతూ.. భారతదేశ 9వ ప్రధానమంత్రిగా పని చేసిన పీవీ గొప్ప రాజనీతిజ్ఞుడని కొనియాడారు. భారతదేశంలో ఆర్థిక సంస్కరణలు తెచ్చి దేశ ఆర్థిక వ్యవస్థను కాపాడిన గొప్ప వ్యక్తి అని అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం పీవీ.నరసింహారావు సేవలను గుర్తించక పోవడమే గాక ఆయనను ఎన్నోసార్లు అవమానించారని, వారిని ఎప్పుడూ కూడా గుర్తించని, కనీస విలువ ఇవ్వని కాంగ్రెస్ పార్టీని క్షమించకూడదని, దేశంలో కాంగ్రెస్ విధానాలను ప్రజలు తిరస్కరించాలని అన్నారు. కార్యక్రమంలో బీజేపీ జిల్లా అధికార ప్రతినిధి ఎడమ సత్యనారాయణరెడ్డి, కిసాన్ మోర్చా జిల్లా ఉపాధ్యక్షుడు కాల్వ పూర్ణచందర్‌రెడ్డి, బీజేవైఎం జిల్లా ప్రధాన కార్యదర్శి ఉదారపు విద్యాసాగర్, నాయకులు నాగుల వెంకటేష్‌గౌడ్, సంటి జితేందర్, దయ్యాల మల్లేశం, బుర్ర సాయిరాంగౌడ్ పాల్గొన్నారు.

గర్శకుర్తిలో ప్రత్యేక పారిశుధ్య కార్యక్రమం



నవతెలంగాణ - గంగాధర : గంగాధర మండలం గర్శకుర్తి గ్రామంలో శుక్రవారం స్థానిక ప్రత్యేక అధికారి, ఎంపీడీవో మల్హోత్ర ఆధ్వర్యంలో జీపీ సిబ్బంది ప్రత్యేక పారిశుధ్య కార్యక్రమాన్ని చేపట్టారు. గ్రామంలోని వీధులు తిరుగుతూ రోడ్లపై గుంతలు పడి నీరు నిలిచింది. ఈ గుంతల వల్ల దోమలు వ్యాప్తి చెందకుండా ఉండేలా జీపీ సిబ్బందితో కలిసి మట్టి నింపి గుంతలు పూడ్చారు. రోడ్లపై చెత్తచెదారం తొలగింపు చర్యలు చేపట్టారు. గ్రామంలో పర్యటిస్తూ ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను అడిగి తెలుసుకున్నారు. గ్రామ కార్యదర్శి శ్రీవాణి, కంప్యూటర్ ఆపరేటర్ గంగాధర రమేశ్, కారోబర్ మనోహర్ పాల్గొన్నారు.

కొత్తపల్లి ఎస్ఐగా ఎస్.సాంబమూర్తి

నవతెలంగాణ - కొత్తపల్లి : టాస్క్‌ఫోర్స్‌లో పని చేస్తున్న ఎస్.సాంబమూర్తిని కొత్తపల్లి ఎస్ఐగా నియమిస్తూ సీపీ అభిషేక్ మహంతి గురువారం ఉత్తర్వులు జారీ చేశారు. ఇక్కడ పని చేస్తున్న డి.చంద్రశేఖర్ వీఆర్ కరీంనగర్‌కు బదిలీ అయ్యారు. కాగా ఎస్.సాంబమూర్తి శనివారం బాధ్యతలు స్వీకరించనున్నారు.

మరుగుదొడ్ల సక్రమంగా నిర్వహించాలని వినతి

నవతెలంగాణ - హుజురాబాద్ : హుజురాబాద్ బస్టాండ్‌లోని మరుగుదొడ్ల నిర్వహణ సక్రమంగా లేదని.. తగిన చర్యలు తీసుకోవాలని కోరుతూ శుక్రవారం మున్సిపల్ కమిషనర్ సల్వాది సమ్మయ్యకు హుజురాబాద్ హెల్ప్ టీం సభ్యులు వినతిపత్రం ఇచ్చారు. కార్యక్రమంలో టీం సభ్యులు మున్వర్, షఫీ, ఇర్ఫాన్ హర్షద్, బాబా ఫరూక్, రకీబు, అబ్దుల్, సోహైల్ పాల్గొన్నారు.

ఒద్యారంలో పంటలు పరిశీలన

నవతెలంగాణ - గంగాధర : గంగాధర మండలం ఒద్యారం గ్రామంలోని మొక్కజొన్న, మక్క, వరి పంటలను మండల వ్యవసాయ అధికారి బండ రాజు పరిశీలించారు. పంటల రక్షణకు రైతులకు పలు సూచనలు, సలహాలు ఇచ్చారు. ఆయనవెంట ఏఈవో అనంతరాజు ఉన్నారు.

యువకుడు ఆత్మహత్య

నవతెలంగాణ - శంకరపట్నం : ఓ యువకుడు బావిలో దూకి ఆత్మహత్య చేసుకున్నాడు. ఎస్ఐ పాకాల లక్ష్మారెడ్డి తెలిపిన వివరాల ప్రకారం.. బెల్లంపల్లికి చెందిన గౌస్ ఆసిఫ్ (32) కొన్ని సంవత్సరాల క్రితం శంకరపట్నం మండలం కరీంపేట గ్రామానికి చెందిన ఎండి కెరిష్మాను వివాహం చేసుకున్నాడు. వీరికి ఇద్దరు పిల్లలు ఉన్నారు. గురువారం మధ్యాహ్నం మద్యం తాగి వచ్చి ఇంటి దగ్గర ఓ వ్యవసాయ బావిలో దూకి ఆత్మహత్య చేసుకున్నట్లు భార్య ఎండి కెరీష్మ తెలిపారు. భార్య ఫిర్యాదు కేసు నమోదు చేసినట్లు ఎస్ఐ తెలిపారు.

కోర్టు అటెండర్ ఆత్మహత్య

నవతెలంగాణ - గన్నేరువరం : మనస్తాపంతో ఓ యువకుడు ఆత్మహత్య చేసుకున్నాడు. ఎస్ఐ చందా నరసింహరావు తెలిపిన వివరాల ప్రకారం.. మండలంలోని గునుకులకొండాపూర్ గ్రామానికి చెందిన కొరివి రామచంద్రం(36) కరీంనగర్‌లోని ఫ్యామిలీ కోర్టులో అటెండర్ ఉద్యోగం చేస్తున్నాడు. పెండ్లి కాకపోవడంతో మనస్తాపంతో రెండు నెలలుగా ఉద్యోగానికి వెళ్లకుండా ఇంట్లోనే ఉంటూ తరచూ తన తల్లితో చెప్పి బాధపడేవాడు. గురువారం రాత్రి ఇంటి పక్కన ఉన్న రేకుల ఇంట్లో ఉరేసుకుని ఆత్మహత్య చేసుకున్నాడు. తల్లి సుగుణ ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ తెలిపారు.

BEFORE THE DEPUTY REGISTRAR OF CHITS/ ARBITRATOR KARIMNAGAR
ARB.NO. 203 of 2022

Between:
KANAKADURGA CHIT FUNDS PRIVATE LIMITED.,
Represented by its A.G.M (Legal), Peddapalli Branch,
Mr. P. Raghunandan, S/o. Lingaiah, Age: 53 years, R/o. Karimnagar of above chit Funds... ... Disputant

AND

RAJESHAM SOORA & Others
2. Mr. Rajaiah Bodasu, S/O. Chinna Rajam, Aged About 43 Years, Occ: Private Employee, R/O. H.No. 9-59/3, Bompally, Peddapally.
5. Mr. Paramesh Sura, S/O. Rajam, Aged About 29 Years, Occ: Business, R/O. H.No. 9-130, Bompally, Peddapally. ... Opponents

Take notice that the above dispute is filed against you and others for recovery of money. Several times notices were issued to you, But you have failed to receive the same. The above dispute is posted on.07-03-2024 for your appearance. On that day you have to appear in person at 11.00 A.M. Before the Deputy Registrar referred above. Other wise the case will be decided ex-parte.

DEPUTY REGISTRAR OF CHITS/ ARBITRATION KARIMNAGAR

BEFORE THE DEPUTY REGISTRAR OF CHITS/ ARBITRATOR KARIMNAGAR
ARB.NO. 658 of 2022

Between:
KANAKADURGA CHIT FUNDS PRIVATE LIMITED.,
Represented by its A.G.M (Legal), NTPC Branch,
Mr. P. Raghunandan, S/o. Lingaiah, Age: 53 years, R/o. Karimnagar of above chit Funds... ... Disputant

AND

RIYAZ HUSSAIN SHAEIK & Others
2. Rafiq Abdul, S/O. Khuddoos, Aged About 42 Years, Occ: Police Constable 968, O/O. Ar Karimnagar Dist, R/O.HNo.14-5-181, Parshuram nagar, Godavarikhani, Ramagundam.
3. Gousuddin Sk, S/O. Ahmed Sk, Aged About 35 Years, Occ: Police Constable 3194, O/O. P.S Karimnagar Dist, R/O.Hno. 4-1-305, Subhash Nagar, Godavarikhani, Ramagundam. ... Opponents

Take notice that the above dispute is filed against you and others for recovery of money. Several times notices were issued to you, But you have failed to receive the same. The above dispute is posted on.07-03-2024 for your appearance. On that day you have to appear in person at 11.00 A.M. Before the Deputy Registrar referred above. Other wise the case will be decided ex-parte.

DEPUTY REGISTRAR OF CHITS/ARBITRATION KARIMNAGAR

BEFORE THE DEPUTY REGISTRAR OF CHITS/ ARBITRATOR KARIMNAGAR
ARB.NO. 131 of 2023

Between:
KANAKADURGA CHIT FUNDS PRIVATE LIMITED.,
Represented by its A.G.M (Legal), Karimnagar Branch,
Mr. P. Raghunandan, S/o. Lingaiah, Age: 53 years, R/o. Karimnagar of above chit Funds... ... Disputant

AND

KATTA SATHYANARAYANA & Others
4. Mr. Perka Mallaiah, S/o. Narsaiah, Aged About 58 Years, Occ:Forest Beat Officer, O/O. Azam Nagar Bhupalapally,
8. Mr. Chiluka Sammaiah, S/o. Pochaiah, Aged About 55 Years, Occ: Technical Officer, O/O. Mipd Mancherial, R/O.H.No. A-108, Lmd Colony, Thimmapur, Karimnagar. P.S Ellandakunta, R/O.H.No:1-93, Vill: Sriramulapeta, Mdl: Veenavanka, Karimnagar. ... Opponents

Take notice that the above dispute is filed against you and others for recovery of money. Several times notices were issued to you, But you have failed to receive the same. The above dispute is posted on 07-03-2024 for your appearance. On that day you have to appear in person at 11.00 A.M. Before the Deputy Registrar referred above. Other wise the case will be decided ex-parte.

DEPUTY REGISTRAR OF CHITS/ ARBITRATION KARIMNAGAR

BEFORE THE DEPUTY REGISTRAR OF CHITS/ ARBITRATOR KARIMNAGAR
ARB.NO. 149 of 2021

Between:
KANAKADURGA CHIT FUNDS PRIVATE LIMITED.,
Represented by its A.G.M (Legal), Bhagathnagar Branch,
Mr. P. Raghunandan, S/o. Lingaiah, Age: 53 years, R/o. Karimnagar of above chit Funds... ... Disputant

AND

MUSHKAM RAMA GOUD & Others
1. Mushkam Rama Goud, S/o. Narayana Goud, Age: 33 Yrs, Occu: Business, R/o. H.No: 2-92, Mahalaxmi Street, Mudhole, Dist: Adilabad.
2. Deshetty Mahesh, S/o. Venkati, Age: 36 Yrs, Occu: Police Constable, O/o. Bhainsa, R/o. H.No:9-40, Near: Venkateshwara Temple, Mudhole, Dist: Adilabad.
3. Babu Susheel Kumar, S/o. Ramesh Babu, Age: 39 Yrs, Occu: S.G.T., O/o. MPPS Vittoli Tanda, Mudhole, R/o.H.No:14-103, Koligally, Mudhole, Dist: Adilabad.
4. Boiniwar Bhoomesh, S/o. Nagnath, Age: 36 Yrs, Occu: Junior Asst, O/o. ZPSS Ashta, Mudhol, Adilabad, R/o.H.No:16-59, Koligally, Mudhole, Dist: Adilabad.
5. Kanam Rajeshwar, S/o. Kanoba, Age: 56 Yrs, Occu: School Asst, O/o. ZPSS Ashta, R/o. H.No: 2-57, Mahalaxmi Street, Mudhole, Dist: Adilabad. ... Opponents

Take notice that the above dispute is filed against you and others for recovery of money. Several times notices were issued to you, But you have failed to receive the same. The above dispute is posted on.07-03-2024 for your appearance. On that day you have to appear in person at 11.00 A.M. Before the Deputy Registrar referred above. Other wise the case will be decided ex-parte.

DEPUTY REGISTRAR OF CHITS/ ARBITRATION KARIMNAGAR

BEFORE THE DEPUTY REGISTRAR OF CHITS/ ARBITRATOR KARIMNAGAR
ARB.NO. 764 of 2022

Between:
KANAKADURGA CHIT FUNDS PRIVATE LIMITED.,
Represented by its A.G.M (Legal), Peddapally Branch,
Mr. P. Raghunandan, S/o. Lingaiah, Age: 53 years, R/o. Karimnagar of above chit Funds... ... Disputant

AND

ADEPU GANESH & Others
1. Adepu Ganesh, S/O.Chandraiah, Aged About: 41 Years, Occ: Business, R/O. H.No.16-7-256, Kakathiya Nagar, Godavarikhani, Peddapally.
2. Syed Usman Pasha, S/O. Kamuroddin, Aged About 47 Years, Occ: General Maz door, O/O.Adiryala LWP, R/O.H.No.2-6/1, Elkalapally, Ramagundam, Peddapally.
3. Domala Raj Kumar, S/o. Venkatesh, Aged About 31 Years, Occ:Business, R/O. H.No. 16-7-256, Kakatiya Nagar, Godavarikhani, Peddapally.
4. Mohammad Abzal, S/o. Azeemoddin, Aged About 34 Years, Occ: Business, R/O. H.No. 3-51, Muslim Wada, Indaram, Jaipur, Mancherial.
5. Mateti Nirmala, W/O.Ganesh, Aged About 35 Years, Occ:House Wife, R/O. H.No. 16-7-256, Kakatiya Nagar, Godavarikhani, Peddapally .... Opponents

Take notice that the above dispute is filed against you and others for recovery of money. Several times notices were issued to you, But you have failed to receive the same. The above dispute is posted on.07-03-2024 for your appearance. On that day you have to appear in person at 11.00 A.M. Before the Deputy Registrar referred above. Other wise the case will be decided ex-parte.

DEPUTY REGISTRAR OF CHITS ARBITRATION KARIMNAGAR